

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

సోమవారం 16-03-2026 పేజీలు: 20




# త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం..!!

2వ పేజీలో





★ గోపాలపట్నంలో అగ్ని ప్రమాదం ★ ఒక ఇంట్లో చెలరేగిన మంటలు ★ పరుగులు తీసిన చుట్టుపక్కల ప్రజలు
★ ఆ ఇంట్లో బాణాసంచా తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ★ సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది

## జూన్ నాటికి 2.60 లక్షల గృహాల పూర్తి లక్ష్యం



6వ పేజీలో

- విశాఖ మెట్రో సాంకేతిక ప్రక్రియలు త్వరలో పూర్తి
- మూడు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు
- పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి పెట్టుబడుల సమీకరణ కీలకం

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం



2వ పేజీలో

- జెడ్పీ సమావేశ మందిరంలో అవగాహన సభ
- వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కమిషన్ సిద్ధంగా ఉంది .. తనూజ రెడ్డి
- వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన అవసరం.. సీపీ శంఖబత్రబాగ్చి

## రక్తమోడుతున్న రహదారులు



3వ పేజీలో

- వరుస రోడ్డు ప్రమాదాలతో హడలెత్తిపోతున్న ప్రజలు
- ప్రమాదాలకు అడ్డాగా ప్రధాన జంక్షన్ లు
- ట్రాఫిక్ నిబంధనలకు నీల్లోదులుతున్న వాహనదారులు
- స్పష్టంగా కనిపిస్తున్న ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం
- చలానాల పైనే ముద్దు
- ప్రమాదాల నియంత్రణపై కనిపించని శ్రద్ధ
- వరస ప్రమాదాలపై ప్రజల

## నేడు 10 తరగతి పరీక్షలు కు సర్వం సిద్ధం..



2వ పేజీలో

- జిల్లాలో 133 కేంద్రాల్లో నిర్వహణ
- 28,983 మంది విద్యార్థులు హాజరు
- 15,292 బాలురు , 13,691 బాలికలు
- 133 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 1,634 మంది ఇన్విజిలేటర్ల నియామకం

## మంగమారిపేట రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు..



2వ పేజీలో

# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం..!!

◆ గోపాలపట్నంలో అగ్ని ప్రమాదం ◆ ఒక ఇంట్లో చెలరేగిన మంటలు ◆ పరుగులు తీసిన చుట్టుపక్కల ప్రజలు ◆ ఆ ఇంట్లో బాణాసంచా తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ◆ పోలీసులకు సమాచారం ◆ సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ◆ కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)

గోపాలపట్నంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఒక ఇంట్లో మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఆ ఇంట్లో ఒక్కసారిగా భారీ పేలుళ్లు జరిగి, మంటలు చెలరేగి, పొగ కమ్ముకోవడంతో చుట్టుపక్కల వాళ్ళు భయానికి గురి అయ్యారు. ఆ ఇంటి నుంచి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేశారు. ఆదివారం రాత్రి గోపాలపట్నంలో గల చంద్రనగర్ లో ఒక ఇంట్లో ఈ ఘటన జరిగింది. భారీ పేలుళ్ళు, మంటలు, దట్ట మయిన పొగ కమ్ముకోవడంతో అక్కడ వారు భయానికి లోనయ్యారు. ఆ ఇంట్లో బాణా సంచా తయారు చేసి నిల్వ ఉంచిన పరిస్థితిలో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొన్న తూర్పుగోదావరిలో జరిగిన ప్రమాద ఘటన ఎంత విషాదం నింపిందో అందరికీ తెలిసిందే. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఆ ప్రమాదం ఘటనలో కొంతమంది అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మరి కొంత మంది చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ఆ ఘటన ఇప్పటికీ కూడా ప్రజలను వెంటాడుతూనే ఉంది. ఇప్పుడు విశాఖలో గోపాలపట్నం పరిధిలో చంద్ర నగర్ లో చోటుచేసుకుంది. ఆ ఇంట్లో నిల్వ ఉంచిన బాణాసంచా కారణంగా జరిగిన ప్రమాదం వలన అక్కడ ఉన్న మందు గుండు సామాగ్రి పేలుళ్ల వల్ల ప్రమాద తీవ్రత మరింత ఎక్కువైంది. అయితే ఈ ప్రమాదంలో అక్కడ వారికి ఎవ్వరికీ ఏమి కాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే అక్కడికి గోపాల పట్నం పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకోవడం జరిగింది. ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా తారాజువ్వలు తయారు చేస్తున్నట్లు అక్కడి వారు ఆరోపిస్తున్నారు. పోలీసులు అలాగే సంబంధిత అధికారులు ఇళ్లల్లో బాణా తయారు చేయడం లేదా భారీ ఎత్తున నిల్వ చేస్తున్న వారిపై సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విశాఖలో ఎక్కడకక్కడ తనిఖీలు నిర్వహించి, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# భోగాపురం వరకు మెట్రో

**- గంటా సూచనకు మంత్రి నారాయణ సానుకూల స్పందన**




**మధురవాడ, మార్చి 15, మేజర్‌న్యూస్:** మెట్రో ను మొదటి దశలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు పొడిగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన సూచనకు మున్సిపల్ మంత్రి పి.నారాయణ సానుకూలంగా స్పందించారు. మెట్రో అధ్యయనంలో భాగంగా వచ్చిన బృందాన్ని కొమ్మాది జంక్షన్ లో గంటా కలిశారు. కూర్మన్నపాలెం నుంచి కొమ్మాది వరకు మెట్రోను పరిమితం చేయడం వల్ల అనుకున్న లక్ష్యం నెరవేరదన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని దృష్టిలో ఉంచుకుని అక్కడ వరకూ మెట్రోను పొడిగించాలని చెప్పారు. మధురవాడ పరిసరాలు ఐటీ - టూరిజం హబ్ గా మారుతున్న నేపథ్యంలో ఉన్నతశ్రేణి ఐటీ నిపుణులకు, టూరిస్టులకు మెట్రో ఉపయోగపడుతుందని వివరించారు. సాధ్యమైనంత త్వరగా మెట్రో ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మూడేళ్లలో మెట్రో పట్టాలు ఎక్కించాలన్న గడువుకు తగ్గట్టు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ తేజ్ భరత్ తదితరులతో గంటా మాట్లాడి పలు సూచనలు చేశారు.

# నేడు 10 తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**- జిల్లాలో 133 కేంద్రాల్లో నిర్వహణ - 28,983 మంది విద్యార్థులు హాజరు - 15,292 బాలురు , 13,691 బాలికలు**

**- 133 పరీక్షా కేంద్రాల ఏర్పాటు - 1,634 మంది ఇన్విజిలేటర్ల నియామకం - 8 సున్నిత కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా**

**- ఉదయం 9 నుంచి కేంద్రాల్లోకి ప్రవేశం - హాల్ టికెట్‌తో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం**



**విశాఖసిటీ, మార్చి 14, మేజర్‌న్యూస్:** జిల్లాలో పదవ తరగతి (ఎస్ఎస్సి) వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.జిల్లాలోని 456 పాఠశాలల నుంచి మొత్తం 28,983 మంది విద్యార్థులు ఈసారి పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 15,292 మంది బాలురు, 13,691 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 133 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌లను నియమించడంతో పాటు మొత్తం 1,634 మంది ఇన్విజిలేటర్లను విధుల్లో పెట్టారు. సమస్యాత్మకంగా గుర్తించిన 8 కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. విద్యార్థులను ఉదయం 9 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం 10 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను లోపలికి అనుమతించరని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తు, ఆరోగ్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం జిల్లాలో 260 మంది స్క్రైబ్స్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

# మంగమారిపేట రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు..

**- నిలదీసిన స్థానికులపై మందుబాబుల దాడి - అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న భీమిలి - వ్యభిచారలకు నిలయంగా రిసార్ట్స్ - అసాంఘిక శక్తులకు కాపలా కాస్తున్న భీమిలి పోలీసులు..!**



**భీమిలి, మార్చి 15, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి మంగమారిపేటలో నివాసాల మధ్యలో ఉన్నటువంటి ఓ రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని నిలదీసిన స్థానికులపై రిసార్ట్ కు వచ్చినటువంటి కొంతమంది యువకులు మద్యం మత్తులో రెచ్చిపోయారు. మంగమారిపేటలో ఉన్నటువంటి ఈ రిసార్ట్ కు వీకెండ్ కి వచ్చిన కొంతమంది యువతీ, యువకులు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, పెద్ద పెద్ద సౌండ్ లో పెట్టుకుని, కేకలు వేస్తూ ఇబ్బంది కలిగిస్తుండడంతో కొంతమంది స్థానికులు నిలదీయడం జరిగింది. రిసార్ట్ చుట్టూ చాలా కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, పగలంతా ఉద్యోగాలు చేసుకొని, రాత్రులు నిద్రపోయే సమయంలో ఇలా పెద్ద పెద్ద సౌండ్ లు పెట్టుకొని, కేకలు వేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెట్టడం న్యాయం కాదని ప్రశ్నించిన కొంతమంది స్థానికులపై రిసార్ట్ కు వచ్చినటువంటి మందుబాబులు మద్యం మత్తులో దాడి చేయడంతో స్థానిక భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. వీకెండ్ ల పేరుతో కొంతమంది యువతీ, యువకులు మంగమారిపేట లో ఉన్నటువంటి ఈ రిసార్ట్ కు వచ్చి, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అనుమతి లేకుండా ఈ రిసార్ట్ లోనే మద్యం సేవిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఎంతో ప్రతిష్టత ఉన్నటువంటి భీమిలి ప్రాంతంలో ఇటువంటి అసాంఘిక శక్తులకు స్థానిక పోలీసులే కాపలా కాస్తున్నారనే అభియోగాలు బలంగా వినిపిస్తున్నాయి. రిసార్ట్ వాళ్ళు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడుతూ స్థానిక పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ నివాసాల మధ్య ఉన్నటువంటి ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తున్న ఇటువంటి రిసార్ట్ లను తొలగించాలని, మాకు ఇబ్బంది కలిగించవద్దు అని ప్రశ్నించిన మాపై విచక్షణారహితంగా మద్యం మత్తులో చేసినటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కొంతమంది భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.

# పపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

★జెడ్పీ సమావేశ మందిరంలో అవగాహన సభ ★వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కమిషన్ సిద్ధంగా ఉంది .. తనూజ రెడ్డి ★ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయం అవసరం ★నాణ్యమైన ఉత్పత్తులు, సేవలపై పర్యవేక్షణ బలోపేతం ★వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన అవసరం : సీపీ శంఖబ్రతబాగ్చి





**విశాఖ సిటీ, మార్చి 15, మేజర్‌న్యూస్:** వినియోగదారులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మార్కెట్‌లో నాణ్యమైన ఉత్పత్తులు, సేవలు వినియోగదారులకు అందేలా పర్యవేక్షణ మరింత బలోపేతం కావాలని సూచించారు. అనంతరం జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు తనూజ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కమిషన్ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కర్ రావు, ఫుడ్ సేఫ్టీ విభాగానికి చెందిన ఏఎఫ్‌సీ చక్రవర్తి, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ థామస్ రవికుమార్, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు వికాస్ పాండే సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# రక్తమోడుతున్న రహదారులు..!

➤వరుస రోడ్డు ప్రమాదాలతో హడలెత్తిపోతున్న ప్రజలు ➤ ప్రమాదాలకు అడ్డాగా ప్రధాన జంక్షన్ లు ➤ ట్రాఫిక్ నిబంధనలకు నీళ్లొదులుతున్న వాహనదారులు ➤స్పష్టంగా కనిపిస్తున్న ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం ➤ చలానాల పైనే ముద్దు ➤ ప్రమాదాల నియంత్రణపై కనిపించని శ్రద్ధ ➤ వరస ప్రమాదాలపై ప్రజల ఆందోళన ➤ ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సీపీ ప్రజల విజ్ఞప్తి

(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)

విశాఖ రహదారులు ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. వరుస ప్రమాదాలు జరుగుతూ ప్రజలను భయానికి గురిచేస్తున్నాయి. రోడ్డుమీదకి రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు.



రోడ్డు మీదకు వస్తే ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో ఈ ప్రమాదాల సంఖ్య మరింత పెరిగింది. ప్రమాదాల సంఖ్య ఎంత ఎక్కువగా ఉందో, ఆ ప్రమాదాలలో మృతి చెందిన వారి సంఖ్య అలాగే గాయపడిన వారి సంఖ్య కూడా అంతకంతకు పెరుగుతూ వస్తుంది. ప్రధాన రహదారి కూడళ్ళలో మాత్రమే కాకుండా,సర్వీస్ రోడ్లలో, హైవే మీద ఈ ప్రమాదాలు తరచుగా జరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అటు పోలీస్ అధికారులు, ఇటు ప్రభుత్వ అధికారులు ప్రమాదాల నివారణ కోసం చేపడుతున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదనే చెప్పాలి. దీనికి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదాలనేవి చోటు చేసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం బిహెచ్.పివి, విశాఖ డైరీ వద్ద జరిగిన రెండు ప్రమాదాలు ప్రజలను భయానికి గురి చేసేది. ఈ రెండు ప్రమాదాలలో ముగ్గురు చనిపోయారు. ఒక ప్రమాదంలో వేగంగా వచ్చిన ఒక లారీ నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఆగకుండా వాహనాలపై దూసుకెల్లడంతో నిద్ర వ్యక్తులు అక్కడికక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు గాజువాకలను వరుణ్ మోటార్స్ లో పనిచేస్తున్న రామకృష్ణగా పోలీసులు గుర్తించారు. ఆయన తన కుమార్తె స్వప్నతో కలిసి ద్విచక్ర వాహనంపై సింహాచలం దర్శనానికి వెళుతుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. అయితే ఈ ప్రమాదం నుండి స్వప్న స్వల్ప గాయాలతో అదృష్టవశాత్తు ప్రాణాలతో బయట పడినట్లు తెలుస్తుంది. మరో మృతుడు మారికవలస ప్రాంతానికి చెందిన సతీష్ గా పోలీసులు భావిస్తున్నారు. అలాగే విశాఖ డైరీ వద్ద జరిగిన మరో ప్రమాదంలో యువతి ప్రాణాలు కోల్పోయింది. ఈ ప్రాంతంలో వరుసగా రెండు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో వాహనాలతో రోడ్డు మీదకు రావాలంటేనే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి. వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదాలు జరిగాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలనేవి ఏవీ పాటించకుండా కిష్టానుసారంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని అంటున్నారు.



## ➤ ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం..

విశాఖలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదాలకంటే నిర్లక్ష్యంగా జరిగివే అధికంగా ఉండటం అందరిని కలిచివేస్తోంది. దీంతో జరుగుతున్న ప్రమాదాలను తలచుకుంటే ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. అతివేగం,ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్‌లతో రెప్పపాటులో రోడ్డు ప్రమాదాలు విశాఖ నగరాన్ని కుదిపేస్తున్నాయి. వాహన చోదకుల ఏమరుపాటు,నిర్లక్ష్యం కాస్తా ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోతున్నాయి.

## ➤ ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు..

జాతీయ రహదారి, సాధారణ రహదారి అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా తరచూ ఈ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. కొందరు ప్రమాదం జరిగిన స్పాట్లోనే చనిపోవడం విచారకరం. కొన్ని ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణమని తెలుస్తుంది. ఈ ప్రమాదాలను చూస్తే ఒళ్ళు జలదరించక మానదు.ఆ ప్రమాదం ఘటనలు అంత దారుణంగా ఉంటున్నాయి.

## ➤ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన..

సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, హెల్మట్ ధరించకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం, రోడ్డుకు అనుకుని వాహనాలను పార్కింగ్ చేయడం, రద్దీ ప్రాంతాల్లో కూడా వేగంగా పోవడంతో ద్విచక్ర వాహనాలు ఎక్కువుగా ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలుస్తోంది. వాహనదరుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. నగరంలో అలాగే నగర శివారు ప్రాంతాలలో కూడా ప్రమాదాల సంఖ్య పెరుగుతూ ఉంది. ప్రమాదాలు వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్నట్లు అటు పోలీసులు కూడా తెలియజేస్తున్నారు. అతివేగంతోపాటు, త్రిబుల్ రైడింగ్, ఎదుటి వాహనాలను ఓవర్టేక్ చూడమంటే కారణాలవల్ల ఈ ప్రమాదల సంఖ్య ఎక్కువ పెరుగుతున్నట్లు పోలీసులు తెలియజేస్తున్నారు.

## ➤ ఈ వాహనాల వల్లే తరచూ ప్రమాదాలు..

నగరంలో ద్విచక్ర వాహనాల వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా ద్విచక్రవాహనాల ప్రమాదాలు మొదటిస్థానంలో నిలిచాయి. రెండు, మూడు స్థానాల్లో నాలుగు చక్రాలు, మూడు చక్రాల(ఆటోలు) వాహనాలు ఉన్నాయి. వీటిలో కారు ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయి. ఇక లారీలు ట్రాలర్లైతే చెప్పనవసరం లేదు. ఈ వాహనాల వల్ల రోడ్లు కూడా పాడవదమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణం అవుతున్నాయి. ఇందులో చాలామంది మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలను అతివేగంగా నడుపుతున్న సమయంలో తమ వాహనాన్ని అదుపు చేయడంలో విఫలం కావడం వల్ల ప్రమాదాలకు కారణమవుతున్నారు.

## ➤ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి..

విశాఖ నగరంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాద నివారణకు తగు చర్యలు తీసుకోవాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ని పలువురు కోరుతున్నారు. జాతీయ తదితర ప్రధాన రహదారుల్లో తరచూ రోడ్డుప్రమా దాలు జరుగుతూ ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోగా వందలమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారని ఆవేదన చెందుతున్నారు. దీంతో బాధిత కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోందని పేర్కొంటున్నారు. చాలామంది రోడ్డుప్రమా దాల్లో గాయపడి నేటికీ వికలాంగులుగా అవస్థలు పడుతున్నారుల్ని, దీంతో విశాఖలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తలచుకుని, రోడ్డెక్కాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు ప్రమాదాలు నియంత్రించే దిశగా సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.




# విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దు

**- విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలి - జిల్లాలో ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి(కసింకోట), మార్చి 14, మేజర్‌న్యూస్:** ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. 16వ తేదీ సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నందున ఆదివారం ఉదయం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీ వి ఎమ్ సి ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు.అక్కడ పరీక్షలు నిర్వహించే నిమిత్తం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం కశింకోటలో గల జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలను సందర్శించి పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు పై ఎవ్వరు ఆందోళన చెందకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయమని విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించి శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానములు విని జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కసింకోటలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనం ( చిల్డ్రన్ హోమ్)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారికి మెనూ ప్రకారము ఆహారం అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారికి అందుతున్న ఇతర సదుపాయాల గురించి విద్యార్థులతో నేరుగా చర్చించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖధికారి గిడ్డి అప్పారావు నాయుడు, డి ఎల్ డి ఓ మంజుల వాణి, ఎమ్ డి ఓ, ఎమ్ ఆర్ ఓ, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి స్వర్ణకుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, జిల్లా కమిటీలు ఏర్పాటు

**: జాతీయ మత్స్యకార సంఘం**



**నక్కపల్లి** , జాతీయమత్స్యకార సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు నియమంచారూ. ఆదివారం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపం తో సమావేశ మై కమిటీలు సభ్యులు నియమించారు. అన కాపల్లి జిల్లా, అధ్యక్షులుగా ఎరిపిల్ల అప్ప లరాజు, రాష్ట్ర కమిట ఉపఅధ్యక్షులుగా చేపల తాతాజీ, రాష్ట్ర జనరల్సెక్రటరిగా కోవిరి వెంకటేష్, జాయింట్ సెక్రటరిగా ఎం. జగ్గారావు, జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎం.కాశీ రమణ , నక్కపల్లి మండల అధ్యక్షులుగామై లిపిల్లికామేష్, మహిళా అధ్యక్షులుగాపిక్కి పైడితల్లి,యస్. రాయవరం అధ్యక్షులుగా వి. కోదండరావును నియమించారు. మీరందరు మత్స్యకారకారుల సమస్యలు కోసం పని చేయాలన్నాను ఈ కార్యక్రమంల్లో నాయకులు వాసుపల్లి జానకి రామ్, సూర్యారావు, రాజు, చేపలకోటమ్మ తదితరులు పాల్గొన్నారు

# జాతరకు సిద్ధమైన శ్రీ నూకంబిక దేవస్థానం





**అనకాపల్లి, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లిలో గవరపాలెంలోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జాతర, కొత్త అమావాస్య, ఉగాది మహోత్సవాలు భారీ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసామని దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ కార్య నిర్వహణ అధికారి యాళ్ళ శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17, నుండి వచ్చేనెల 17 వరకు నెలరోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని, జాతర, కొత్త అమావాస్యకు ఆలయానికి వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. క్యూలైళ్లు చలువపందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్ లో ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నపిల్లలకు పాలు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది భారీ విద్యుత్ అలంకరణ, స్టేజ్ ప్రోగ్రామ్, నేల వేషాలు కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తనీయకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని, వీటితోపాటు మెడికల్, ఫైర్, జీవీఎంసీ, విద్యుత్, శాఖ అధికారులు కూడా ఏర్పాటు చేస్తున్నారని అని తెలియజేశారు.

# పడగవిప్పిన బొగ్గు కాలుష్యం

**- సమీపంలోని బొగ్గు, తారు ప్లాంట్లను వెంటనే నిలిపివేయాలంటూ ప్రజల ఆందోళన - ప్రతీరోజు వాయు, నీరు కాలుష్యంతో తీవ్ర అవస్థలు - అధికారులు స్పందించి ప్రాణాలు కాపాడాలని మొర పెట్టుకున్న మహిళలు**







**అనకాపల్లి, మార్చి 15, మేజర్‌న్యూస్:** మండలంలోని పిసినికాడ పంచాయతీ శివారు బీఆర్టీ కాలనీపై విపరీతమైన బొగ్గు ధూళి, ధుమ్ము పడి ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని సమీప కాలనీల ప్రజలతో ఆదివారం సదరు కంపెనీలకు వెళ్లి ప్లాంట్లను తక్షణమే నిలివేయాలంటూ ఆందోళన నిర్వహించారు. ముందుగా బీఆర్టీ కాలనీ, గంటా నగర్, జగనన్న కాలనీ, టిడ్కో గృహ సముదాయాల ప్రజలు మూకుమ్మడిగా బయలుదేరి బీఆర్టీ కాలనీ సమీపంలోని మహాలక్ష్మీ వెల్ మెన్ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్(అనహిత రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్) అను బొగ్గు కంపెనీ వద్దకు వెళ్లి బొగ్గు కంపెనిను వెంటనే నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు. ఒకప్పుడు కేవలం రాత్రిపూట మాత్రమే కంపెని పనిచేసేదని అప్పుడు కాలనీపై ఇంత కాలుష్య ప్రభావం లేదన్నారు. కాని కొంతకాలంగా 24 గంటలూ అనగా నిరంతరం కంపెనీ రన్ చేయడంతో సమీప కాలనీలపై తీవ్రస్థాయిలో బొగ్గు దుమ్ము, ధూళి పడి వాయు, నీరు కాలుష్యం ఏర్పడుతుందని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలతో బొగ్గు, తారు కంపెనీల యజమానులు వ్యాపారం చేస్తున్నారని, వృద్దులు, చంటి పిల్లలతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించడంలేదని విమర్శించారు. ఇళ్లపైన, మేడలమీద, ఆరు బయట తీవ్ర స్థాయిలో బొగ్గు బూడిద వచ్చిపడుతుందని, వేసవికావడంతో సాయంత్ర సమయాల్లో ఆరుబయట కూర్చుండేందుకు అవకాశం లేకపోయిందన్నారు. రాత్రిపూట మరీ అన్యాయంగా పరిస్థితులు ఉన్నాయని పగటిపూట వేసవి వేడితోనూ రాత్రిపూట బొగ్గు బూడిదలతోనూ సహవాసం చేయాల్సివస్తుందని, యాజమాన్యాలు స్పందించి కంపెనీలను వెంటనే ఆపేయాలని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజల నివాసాలకు దూరంగా కంపెనీలను తరలించాలని నినాదాలు చేశారు. సదరు యాజమాన్యం స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీ ప్రజలు శాంతించి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రజలు, మహిళలు, నాయుకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూర్య విజయనగరం

## రామతీర్థంలో 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షల పరిశీలన

### కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారి సందర్శన



**నెల్లిమర్ల, మార్చి 16, మేజర్ న్యూస్ :** వయోజన విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన 'ఉల్లాస్' అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన తుది పరీక్షలను కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎద్యుకేషన్ సెక్రటరీ ప్రదీప్ బి. హెడావు రామతీర్థం ప్రాథమిక పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షల సరళిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రానికి చేరుకున్న ఆయన, పరీక్ష రాస్తున్న అభ్యాసకులతో నేరుగా మాట్లాడారు. పరీక్ష ఏ విధంగా ఉంది. ప్రశ్నలు అర్థమవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అభ్యాసకులు రాసిన సమాధాన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. ఉల్లాస్ తరగతులు క్రమబద్ధంగా జరిగాయా హాజరు శాతం ఎలా ఉంది. అనే విషయాలపై ఆరా తీశారు. పరీక్షల నిర్వహణపై ఆరా ఈ సందర్భంగా జిల్లాలో మరియు మండల పరిధిలో ఎన్ని కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయి, ఎంత మంది అభ్యర్థులు హాజరయ్యారనే గణాంకాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ అడల్ట్ ఎద్యుకేషన్ ఎడి, అడల్ట్ ఎద్యుకేషన్ డిడి, వయోజన విద్య ప్రత్యేకాధికారి వేణు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి, ఎపిఎం సురేష్, ఎపిఓ రామారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో పౌరసరఫరాలు, విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు

### – 13 గృహ వినియోగ సిలిండర్లు సీజ్



**నెల్లిమర్ల, మార్చి 15, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలం, నగర పంచాయతీ పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం ఉమ్మడి తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో వాణిజ్య అవసరాలకు అక్రమంగా వాడుతున్న 13 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అధికారులు గుర్తించి, వాటిని సీజ్ చేశారు. ?వ్యాపార సంస్థల్లో సబ్సిడీపై వచ్చే డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నారన్న సమాచారంతో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. మొత్తం 13 సిలిండర్లు వీటిలో 11 హెచ్.పి, 2 ఇండియన్ సిలిండర్లు ఉన్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన సదరు హోటల్ యజమానులపై 6ఏ కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సీజ్ చేసిన సిలిండర్లను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు స్థానిక గాయత్రి గ్యాస్ ఏజెన్సీకి భద్రపరచడం కోసం అప్పగించారు. ?ఈ సందర్భంగా అధికారులు కీలక సూచనలు చేశారు. గృహ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వ్యాపార సంస్థల్లో వాడటం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ సింహాచలం, సీహెచ్‌డీటీ శంకర రావు, హెచ్‌సీ కామేశ్వరరావు, పిసీలు పురుషోత్తం రావు, తిరుపతి రావు, మరియు వీఆర్ఓ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ పాలక వర్గానికి ఇదే ఆఖరి సమావేశం

### నేడు పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశం




**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరుగనుంది. ప్రస్తుత పాలక వర్గానికి ఇదే చిట్టచివరి సమావేశం. 2021మార్చి 18వ తేదీన పాలకవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అప్పట్లో మొదటి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయిన వరకు నియోజకవర్గం పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న ఓ కీలక నాయకుడు ఆదేశాల మేరకు కౌన్సిల్ సమావేశాలు జరిగేవి. కౌన్సిల్ సమావేశానికి ముందురోజు ప్రీ కౌన్సిల్ నిర్వహించి సభ్యులకు దిశానిర్దేశం చేసేవారు. ప్రీ కౌన్సిల్ లో నిర్దేశించిన అంశాలను ఎంపిక చేసిన సభ్యులు మాత్రమే ప్రస్తావించేవారు. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుని, మేయర్ విజయలక్ష్మిని నామమాత్రం చేసి కొంతమంది పాలకవర్గ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అంతేకాకుండా నగరపాలక సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకొని పెత్తనం చెలాయించారు. రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా వీరి కనుసన్నల్లోనే పాలన జరిగింది. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు నగర పాలక సంస్థ కార్యాలయం వైపు కన్నెత్తి చూడకపోవడంతో వీరి హవాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ముఖ్యంగా అయిదేళ్ల పాలనలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు అవినీతికి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చినా, కౌన్సిల్ సమావేశాల్లో ఒక్క సభ్యుడు ప్రస్తావించిన సందర్భాలు లేవు. అనేకమంది సభ్యులు తరచూ సమావేశాలకు గైర్హాజరు కాగా కొంతమంది సమావేశాలకు హాజరై మధ్యలో వెళ్లిపోగా, మరికొంతమంది సమస్యల గురించి ప్రస్తావించలేదు. అయిదేళ్ల పదవీకాలం గడువు మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో చిట్టచివరి సమావేశాన్ని సోమవారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఉపాధి హామీ పథకం వేతన దారుణాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### డ్రగ్స్ కేసులో పట్టుబడిన ఎంపిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి : పిసిసి అధ్యక్షురాలు షర్మిల





**బొబ్బిలి, మార్చి 15: మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ పథకం వేతనదారులు సమస్యల ను అధికారులు పరిష్కరించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ మేరకు విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం, పారాది గ్రామంలో ఆదివారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి పాల్గొన్నారు. ఈ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం వేతనదారుల తో మాట్లాడారు. అనంతరం వారి సమస్యలు తెలుసుకున్నారు. అంతే కాకుండా బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల అనేక సమస్యల గురించి ప్రజలు విజ్ఞప్తి చేయగా, స్థానిక ప్రజాప్రతినిధుల తోనూ అలాగే ప్రభుత్వ అధికారులతో ఫోన్లో మాట్లాడి, పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ మరియు స్థానిక నాయకులు మువ్వల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పాల్గొన్నారు.

**డ్రగ్స్ కేసులో పట్టుబడిన ఎంపి ని టిడిపి పార్టీ భర్తరఫ్ చేయాలి :** ఈ డ్రగ్స్ కేసు విషయంపై బొబ్బిలిలో పర్యటించిన పిసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ ఒక అధికార పార్టీ ఎంపీ డ్రగ్స్ తీసుకుంటూ,పోలీసులకు పట్టుబడడం చాలా సిగ్గుచేటు అని, వెంటనే అతనిని ఎంపీ పదవి నుంచి, అలాగే టిడిపి పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని, ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

## పెండింగ్ గ్రీవెన్స్‌లు వెంటనే పరిష్కరించాలి : డీడీఓ

**చీపురుపల్లి మార్చి 15 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో అపరిష్కృతంగా ఉన్న మండలంలోని గ్రీవెన్స్ అర్జిదారుల సమస్యలు వెంటనే స్పందించి పరిష్కరించాలని డీడీఓ కొత్తకోట హేమసుందరరావు అధికారులకు ఆదేశించారు. మండలంలోని చిన్ననడిపల్లి లో కలెక్టర్ గ్రీవెన్స్ లకు వెళ్లి, అసంతృప్తిగా ఉన్న గ్రీవెన్స్ లను పిర్యాదుదారులతో మాట్లాడి ఆదివారం పరిశీలించారు. ఎందుకు అసంతృప్తిగా ఉన్నది, ఇంకా ఎంతవరకు పని కావాల్సి ఉంది అని అడిగి తెలుసుకన్నారు. మండలంలో పలు గ్రామాల నుండి వస్తున్న పిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. శాఖల వారిగా, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, రిజిస్ట్రేషన్ శాఖ ఇలా వివిధ శాఖలకు వస్తున్న పిర్యాదులను పరిష్కరించి, ప్రజల్లో సంతృప్తి స్థాయిలను పెంచాలని సూచించారు. వచ్చిన గ్రీవెన్స్‌లు పరిష్కారం కాక, ఒకవేళ పరిష్కారం అయినా పూర్తి స్థాయిలో పరిష్కారం కాకపోవడం వలన అసంతృప్తి పెరిగి తద్వారా మండల, జిల్లా స్థాయి ర్యాంకులు పడిపోతున్నాయన్నారు. కావున ప్రజల యొక్క గ్రీవెన్స్‌లు వేగంగా పరిష్కరించాలని కోరారు. అనంతరం స్థానిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఉల్లాస్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే ఇంటి పన్నుల వసూళ్లలో భాగంగా స్థానికుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు.


ఉల్లాస్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డీడీఓ కొత్తకోట హేమసుందరరావు

# పెళ్లి సంబంధం నచ్చక ఇంటి నుంచి వెళ్లిన యువతి...

- తల్లిదండ్రుల చెంతకు చేర్చిన టూ టౌన్ పోలీసులు
- టూటౌన్ పోలీసుల పనితీరు పై సిపి హర్షం



**జగదాంబ, మార్చి 15, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు చూసిన పెళ్లి సంబంధం నచ్చక ఇంటిని వీడి వచ్చిన యువతిని గుర్తించిన టూ టౌన్ పోలీసులు, ఆమెను సురక్షితంగా తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటన విశాఖ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం చిక్కడపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన బుజ్జమ్మ అఖిల (21)కు ఆమె తండ్రి రామకృష్ణ వివాహ సంబంధం చూసారు. అయితే ఆ సంబంధం అఖిలకు నచ్చకపోవడంతో ఈ నెల 11వ తేదీన ఇంటిని విడిచి విశాఖపట్నం చేరుకుంది. శనివారం సాయంత్రం సెంట్రల్ పార్క్ సమీపంలో టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు వై. శివకుమార్, జి.దేవి విధులు నిర్వహిస్తున్న సమయంలో అఖిల అనే మహిళ ఒంటరిగా కూర్చొని ఉండడాన్ని గమనించారు. ఆమెను ప్రశ్నించగా, ఇంట్లో చూసిన పెళ్లి సంబంధం ఇష్టం లేక ఇంటిని వదిలి వచ్చానని పోలీసులకు తెలిపింది. ఈ విషయాన్ని కానిస్టేబుళ్లు టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల తో యువతి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం వారిని విశాఖకు రప్పించారు. ఆదివారం ఉదయం సీఐ ఎర్రం నాయుడు యువతిని ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా యువతి, తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల పెళ్లిళ్ల విషయంలో తల్లిదండ్రులు వారి అభిప్రాయాలు, ఇష్టాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ ఘటనలో చురుకుగా వ్యవహరించిన సీఐ ఎర్రం నాయుడు, కానిస్టేబుళ్ల శివకుమార్, దేవిలను పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ-1 మణికంఠ చందోలు, ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి అభినందించారు. యువతి తల్లిదండ్రులు కూడా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# వేములవలసలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- 10 మద్యం సీసాలు స్వాధీనం...
- పత్రాలు లేని 7 వాహనాలు సీజ్







**ఆనందపురం, మార్చి 15, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆనందపురం పోలీసులు ఆదివారం ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి వేములవలస గ్రామంలో కార్డన్-సెర్చ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు ఆదేశాల మేరకు ఎస్సై హరీష్ ఆధ్వర్యంలో వేములవలస గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ద్విచక్ర వాహనాలను ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంచడం జరుగుతుందని, ఒకవేళ సరైన ధృవపత్రాలు ఉన్నట్లయితే చూపించి, తమ యొక్క ద్విచక్ర వాహనాలను తీసుకుని వెళ్ళవచ్చని ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు తెలిపారు. అంతేకాకుండా ఈ తనిఖీ లో అక్రమ మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తి నుండి 10(180మి.లీ)బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సంబంధిత వాహందారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆనందపురంలో నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ స్పష్టం చేశారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ఉపేక్షించేది లేదని, నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వమని సీఐ సిహెచ్ వాసు నాయుడు హెచ్చరించారు. అనుమానాస్పద కదలికలుపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# సభ్యత్వ నమోదు లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగబాబు

**మధురవాడ, మార్చి 15, మేజర్‌న్యూస్:** మధురవాడ జీవీఎంసీ 7వ వార్డు పరిధిలోని,ఉడా రోడ్‌లో జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు ఆదివారం కోలాహలంగా జరిగాయి.వేడుకల్లో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, ఎంఎల్సీ నాగబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.నాగబాబు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సభ్యత్వ నమోదు కీలకమని,ప్రతి ఇంటికీ పార్టీ సందేశాన్ని చేరవేయాలని సూచించారు. భీమిలి నియోజకవర్గంలో జనసేన జెండా రెపరెపలాడాలని,ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ పంచకర్ల సందీప్,భీమిలి మండల అధ్యక్షులు నక్కా శ్రీధర్,7వ వార్డు అధ్యక్షులు నాగోతి నర్సి నాయుడు,బీవీ కృష్ణయ్య,పోతిన మీనాక్షి, పోతిన అనురాధ,సేకరి శ్రీను,పిల్ల శ్రీను,పేకేటి శ్రీను, జగ్గు పిల్లి నాని, విజయ పాత్రుడు, వెంకటేష్, జి. కామేష్, ఫయాజ్, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి పెట్టుబడుల సమీకరణ కీలకం

- జూన్ నాటికి 2.60 లక్షల గృహాల పూర్తి లక్ష్యం
- విశాఖ మెట్రో సాంకేతిక ప్రక్రియలు త్వరలో పూర్తి
- మూడు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి పెట్టుబడులను సమీకరించడం, పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో యూవిన్ (అర్బన్ ఇన్వెస్ట్మెంట్ విండో ) కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల ప్రతినిధులతో ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులను క్యాపిటల్ మార్కెట్ల ద్వారా సమీకరించడం, మున్సిపల్ బాండ్లు, ఇతర పెట్టుబడి అవకాశాలను వినియోగించడం వంటి అంశాలపై ఈ వేదికలో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థలు అభివృద్ధి ప్రాజెక్టులను రూపొందించడంలో, ఆర్థిక వనరులను సమీకరించడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ఈ తరహా వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, రవాణా, గృహ నిర్మాణం వంటి కీలక రంగాల్లో బ్యాంకబుల్ ప్రాజెక్టులను సిద్ధం చేయడానికి సాంకేతిక, ఆర్థిక మార్గదర్శనం అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో ఆలస్యం జరిగినప్పటికీ, వాటిని పూర్తి చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో సుమారు 20 వేలకుపైగా గృహాలు నిర్మాణ దశలోనే నిలిచిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ గృహ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే వేలాది ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, జూన్ నెలాఖరు నాటికి సుమారు 2.60 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 90కు పైగా మున్సిపాలిటీలు, 9 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయని, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో ఆస్తుల వినియోగం, ఆదాయ వనరుల విస్తరణ వంటి మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు జాయింట్ కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమించామని చెప్పారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై "రైట్స్" సంస్థ అధ్యయనం చేస్తోందని, రెండు నెలల్లో ఆ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అనంతరం పనులను వేగవంతంగా చేపట్టి మెట్రో ప్రాజెక్టును మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్ తరహాలో విశాఖపట్నానికి సెమీ రింగ్ రోడ్ అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు ఈ ప్రాజెక్టును వీఎంఆర్‌డీఏ పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన ఒక రహదారి నిర్మాణానికి అటవీ భూమి అడ్డంకిగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో చర్చించి సమస్యను పరిష్కరించినట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం సెంటు భూమి కేటాయింపుల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, దీనిపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందన్నారు. అయితే విచారణ కారణంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం ఉండదని మంత్రి స్పష్టం చేశారు.




# రోడ్డెక్కిన మాంసపు వ్యాపారం..!



**– అపరిశుభ్రత నడుమ విక్రయాలు – పట్టని పంచాయతీ..– ప్రజా ఆరోగ్యం పంచకు చేరుతుంది..**

**నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలో నడిరోడ్డు పై, మురుగు కాలువల ప్రక్కన, అపరిశుభ్ర వాతావరణం లో మాంసపు విక్రయాలు కొనసాగుతున్నాయి. కనీస పరిశుభ్రత లేని ప్రాంతాలలో, మురుగ కాలువల చెంత, గొర్రెలను, మేకలను నరికి, వేలాడదీసి రోడ్డుపైనే అమ్మకాలు చేస్తున్నారు. ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా అత్యంత దారుణంగా ఈ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ, వ్యర్థాలను బహిరంగంగా పడేస్తున్నారు. వీటివల్ల పరిసర ప్రాంతాల్లో దుర్వాసనతో పాటు, క్రిమి కీటకాల వ్యాప్తి కూడా అధికమైంది. మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. పారిశుధ్య నిర్వహణ లేక దుర్వాసన వ్యాప్తి చెంది. ముక్కు మూసుకోవాల్సిందే.. గ్రామపంచాయతీ, రెవెన్యూ, ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. బహిరంగ ప్రదేశాలలో మాంసపు విక్రయాలను చేయకూడదని నిబంధనలు ఉన్న నరసన్నపేటలో మాత్రం పట్టించుకునే నాధుడే కరువయ్యారు . ప్రజా ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నా, కనీస చర్యలు చేపట్టకపోవడం, అధికారుల నిర్లక్ష్యానికి తార్కాణం. మురుగ కాలువలోని క్రిమి కీటకాలు, ఈగలు మాంసము, చేపలుపై చేరి అనేకరోగాల వ్యాప్తికి కారణం అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. డయేరియా వంటి రోగాలు వ్యాప్తి చెందితే గానీ అధికారుల్లో చలణము రాదని, పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నరసన్నపేట గ్రామపంచాయతీ, మండల అధికారులు ప్రజల సమస్యలపై, పారిశుధ్య నిర్వహణపై స్పందించడం మరచిపోయారని అపోహ ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ఇటువంటి పరిస్థితులపై కనీసం జిల్లాస్థాయి అధికారులైన స్పందించాలని, అవసరమైన ఆదేశాలిచ్చి బహిరంగ ప్రదేశాల్లో మాంసం, చేపల విక్రయాలను నిలుపుదల చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక పల్లిపేట జంక్షన్ మొదలుకొని, పెద్ద పేట వరకు ఈ వ్యాపార కార్యకలాపాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. గ్రామపంచాయతీ ఆశీల వసూళ్లకు మాత్రమే అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ప్రజా ఆరోగ్యం పై, ప్రజల సౌకర్యాలపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులను సైతం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ పరిసర ప్రాంతాలలో చేపలు, మాంసం విక్రయాలకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించండి



**–పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత – ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం మార్చి 15 మేజర్‌న్యూస్** :శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని 80 అడుగుల రోడ్డులో పీడియాట్రిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “సిక్కోలు సంత” కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరై సంతను ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు, వైద్యులు మరియు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో మొదటిసారిగా ఈ విధంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు నేరుగా అందించే వారపు సంతను ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. తూర్పు కనుమల ప్రాంతాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పండించిన వరి, పండ్లు, పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, కూరగాయలు, అలాగే విలువ ఆధారిత ఉత్పత్తులు, గానుగ నూనెలు వంటి సహజ మరియు సేంద్రియ ఉత్పత్తులను ఈ సంత ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంతల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశం లభిస్తుందని, దీంతో రైతులకు మంచి ఆదాయం కూడా కలుగుతుందని ఆయన అన్నారు. మధ్యవర్తులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు ఉత్పత్తులను అందించడం ద్వారా రైతులకు లాభం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో రసాయనాలు లేని సహజ ఆహార పదార్థాల వినియోగం చాలా అవసరమని ఎమ్మెల్యే చెప్పారు. “ఆహారమే ఆరోగ్యం” అనే సిద్ధాంతంతో ఈ సిక్కోలు సంత కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. సహజ వ్యవసాయం ద్వారా పండించిన ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చని, భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని అందించవచ్చని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మరింతగా ముందుకు రావాలని, ప్రజలు కూడా సేంద్రియ ఉత్పత్తులను వినియోగించి రైతులకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి సంతలు జిల్లాలో మరిన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల ఆరోగ్యం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో ఒక మంచి ఆరంభమని తెలిపారు.

# ఆత్మవిశ్వాసమే విజయం ..

**– 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్..**
**– డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..**



**నరసన్నపేట మార్చి 15 మేజర్‌న్యూస్** :నరసన్నపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల 10వ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో వ్రాయాలని నరసన్నపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆల్ ద బెస్ట్ చెప్పారు . ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని, భయాన్ని వీడి చక్కనైన మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను వ్రాయాలని, ఆత్మవిశ్వాసమే విజయాన్నిస్తుందని కృష్ణ చైతన్య అన్నారు. పరీక్షలు విద్యార్థి జీవితంలో ఒక భాగం మాత్రమేనని, విద్యార్థి ప్రతిభకు మార్కులు కొలమానం కాదని, విద్యార్థులపై తల్లిదండ్రులు ఎటువంటి ఒత్తిడి చేయవద్దని, తల్లిదండ్రులకు కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. పరీక్షలు నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలను విద్య,వైద్య,పోలీస్ శాఖ అధికారులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**– ఒత్తిళ్లకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి**



**కోటబొమ్మాళి, మార్చి 15, మేజర్ న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమవుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశు సంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు మరో కీలక అడుగు వేస్తున్న ఈ సమయంలో లక్ష్యంపైనే దృష్టి పెట్టి శ్రమించాలని మంత్రి సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ధైర్యంగా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరమైన చోట వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు.




## ఏజెన్సీ కొండచీపుర్లకు బలే డిమాండ్



**సీతంపేట మార్చి 15 మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీలో పండే కొండ చీపుర్లు కు బలే డిమాండ్ ఉంది. ప్రతీ సోమవారం జరిగే వారపు సంతకు పెద్ద ఎత్తున గిరిజనులు కొండ చీపుర్లు తెచ్చి అమ్మకాలు చేస్తుంటారు. అయితే ఆదివారమే సంతకు చీపుర్లు తెస్తుంటారు. వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తారు. పట్టణప్రాంతాలు విశాఖ, కాకినాడ, రాజమండ్రి, ఇటు పార్లాకిమిడి, బరహంపురం వరకూ వెళ్తుంటాయి. చీపుర్లు సైజ్, తెలుపు, కొంచం బ్లాకు, చిన్న, పెద్ద సైజులు బట్టి 35రూపాయలు నుండి 20రూపాయలు వరకు వ్యాపారులు కనుగొను చేస్తుంటారు. గతంలో జి సి సి అడ్డాకులగూడ, మెట్టూరు వద్ద చెక్ గేట్‌లు ఏర్పాటు చేసి పర్మిషన్ కొరకు రుసుము వసూలు చేసేవారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

### పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, మార్చి 15, మేజర్ న్యూస్ :** నేటి నుంచి పరీక్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులందరూ ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాసి, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గత కొద్ది నెలలుగా పడ్డ కష్టానికి ఫలితం దక్కే సమయం ఆసన్నమైందని, ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.పరీక్షా కేంద్రంలో ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదివి, సమయాన్ని సరిగ్గా కేటాయించుకుంటూ సమాధానాలు రాయాలని కోరారు. పరీక్షా నిబంధనలను అతిక్రమించకుండా, క్రమశిక్షణతో వ్యవహరించాలని విద్యార్థులకు హితవు పలికారు. పరీక్షలు సజావుగా సాగేలా జిల్లా విద్యాశాఖ అధికారులకు, పోలీసు యంత్రాంగానికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశామని, కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా, వారికి మానసిక ధైర్యాన్ని అందించాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులందరూ శత శాతం ఉత్తీర్ణత సాధించి, గత మూడేళ్ల మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర స్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రామాల్లో అక్షరాంధ్ర, ఉల్లాస్ ఫైనల్ పరీక్ష నిర్వహణ

– పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి,ఏపీఎం అప్పలనాయుడు – పరీక్షలకు ఇన్విజిలేటర్ లుగా వ్యవహరించిన అంగన్వాడీ వర్కర్లు

– వెలుగు సీసీలు చందాన తిరుపతి రావు,చంద్రమోహన్, లక్ష్మణరావులు





**గరుగుబిల్లి, మార్చి 15, మేజర్ న్యూస్ :** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అక్షరాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో ఆదివారం అభ్యాసకులకు అర్హత పరీక్షను నిర్వహించారు.మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో 66 కేంద్రాలలో అక్షరాంధ్ర మరియు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అక్షరాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి నిర్వ హించిన పరీక్షా కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి, మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మామిడి ఈశ్వరమ్మ, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు, తోయక చంద్రమోహన్, వడిశాపు లక్ష్మణరావు, కోటిపల్లి మరియదాసు తదితరులు పరిశీలించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ మండల పరిధిలోని 66 పరీక్ష కేంద్రాల్లో అభ్యాసకులకు నిర్వహించిన పరీక్షలకు అంగన్వాడీ వర్కర్లు ఇన్విజిలేటర్లుగా వ్యవహరించడం జరిగిందన్నారు. ఫైనల్ పరీక్షలకు అభ్యాసకులందరూ హాజరు కావడం జరిగిందని వెల్లడించారు.పరీక్షలు పూర్తయిన అనంతరం మూల్యాం కనం పూర్తి చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, గాడి వెంకట నాయుడు, అల్లు అశోక్, నగిరెడ్డి ఆదినారాయణ, మండల ఫకీరునాయుడు, మర్రాపు శంక ర్రావు, బూరి దాలినాయుడు, బొడ్డాన శంకర్రావు, శివ్వాల సత్యనారాయణ, అధికారి రాంప్రసాద్, మామిడి రాధ, తెర్లి చిన్నమ్మలు, బొత్స లలిత, ఎస్ నాగమణి, వెలుగు వివోఏలు ఇజ్జురోతు గౌరి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, గొట్టాపు జ్యోతి బొబ్బిలి జ్యోతి, బంటు రాజేశ్వరి, గులిపల్లి అనురాధ, ఓలేటి పావని, చదురు వరలక్ష్మి, గంట జయలక్ష్మి ఏగిరెడ్డి భవాని తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్

### పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

### ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు

### శాలువ కప్పి సన్మానించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి





**గరుగుబిల్లి, మార్చి 15, మేజర్ న్యూస్ :** రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆదివారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యా రాణికి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదే విధంగా రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణికి రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి త విటినాయుడు(రాంబాబు) పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం మంత్రివర్యులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.అదే విధంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా ప్రాథమిక అక్షరాస్యతా పరీక్ష



**పార్వతీపురం, మార్చి 15 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి గారి ఆదేశాల మేరకు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మార్చి 15, 2026, ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక అక్షరాస్యతా పరీక్ష అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం 1,417 కేంద్రాలలో (ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలు) ఈ పరీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 67,686 మంది అభ్యాస కులను గుర్తించగా, వారిలో 66,467 మంది (సుమారు 98%) పరీక్షకు హాజరయ్యారు. అభ్యాసకులకు మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహించారు. ఇందులో చదవడం: 50 మార్కులు,రాయడం : 50 మార్కులు, లెక్కలు చేయడం: 50 మార్కులుగా కేటాయించారు. ఈ కార్యక్రమ విజయవంతానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, డ్వామా ప్రాజెక్ట్ అధికారి, మెప్మా ప్రాజెక్ట్ అధికారి, ఐసిడిఎస్, విద్యాశాఖ, సీఈఓ జిల్లా పరిషత్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారులతో పాటు మండల, మున్సిపల్, గ్రామ మరియు వార్డు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ఇన్విజిలేటర్లుగా మరియు వాల్యుయేటర్లుగా వ్యవహరించారు. తదుపరి ప్రక్రియ పరీక్షా పత్రాల మూల్యాంకనం పూర్తి అయింది. సదరు మార్కుల వివరాలను వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్‌కు అందజేయనున్నారు. వీరు అభ్యాసకుల మార్కులను వెంటనే 'అక్షర ఆంధ్ర' యాప్‌లో నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. అక్షరాస్యత దిశగా జిల్లా అడుగులు వేయడంలో ఈ పరీక్ష కీలకమని అధికారులు పేర్కొన్నారు.






# పదో తరగతి టాపర్లకు వి.కె.ఫ్యామిలీ ఫౌండేషన్ నగదు ప్రోత్సాహం

**బాడంగి, మార్చి 15 (మేజర్ న్యూస్) :** విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఈ నెలలో నేటి నుండి జరుగుతున్న పదో తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు వి.కె. ఫ్యామిలీ ఫౌండేషన్ ముందుకొచ్చింది. ప్రతి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన తొలి 10 మంది విద్యార్థులకు మొత్తం రూ.80 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి, బాడంగి జడ్పీ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు తెలిపారు. ఈ ప్రోత్సాహక బహుమతుల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.20,000, రెండో ర్యాంకుకు



రూ.15,000, మూడో ర్యాంకుకు రూ.10,000 అందజేయనున్నారు. అలాగే తదుపరి ఏడుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు ప్రోత్సాహం జిల్లా డీఈఓల చేతుల మీదుగా అందజేస్తారని తెలిపారు. గతంలో కూడా ఫౌండేషన్ ద్వారా మూడు జిల్లాల్లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు 950 సైకిళ్లు పంపిణీ చేయడంతో పాటు 150 మంది అనాథ విద్యార్థులకు డిగ్రీ పూర్తయ్యే వరకు నెలకు రూ.1000 చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షలను శ్రద్ధగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఫౌండేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

# నెల్లిమర్లలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

**నెల్లిమర్ల, మార్చి 15 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల నగర పంచాయతీ ప 15వ వార్డులోని ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం శంకుస్థాపన చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి విజయనగరం పార్లమెంటరీ ఇన్-ఛార్జ్, నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి ఆదేశానుసారం ఈ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు గంటా సత్యనారాయణ, నాయకులు బంగారు శంకర రావు, నగర పంచాయతీ సీనియర్ నాయకులు, సురకాశి కృష్ణమోహన్, బంగారు భాను, సాకేటి రాము, సాకేటి చంటి, సాకేటి కాశి, నక్కన లక్ష్మణ్, తెలుగు సింహాచలం, తెలుగు అప్పారావు, పలికిల రామారావు మరియు ఇతర కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# గుర్లలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర పరీక్షలకు 5992 మంది హాజరు



**గుర్ల, మార్చి 15 (మేజర్ న్యూస్) :** గుర్లలో ఉల్లాస్ అక్షరాంధ్ర పరీక్షలకు 5992 మంది పాల్గొని విజయవంతంగా పరీక్షలు రాశారని ఎంపీడీవో ఆర్ మురళీధర్ రావు ఏవో వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉల్లాస్ అక్షర ఆంధ్ర పరీక్షలలో భాగంగా మండలములో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం ఉల్లాస్ అక్షర ఆంధ్ర పరీక్షలు నిర్వహించబడ్డాయని తెలియజేసారు. ఈ మేరకు 58 సెంటర్లలో 5997 మందికి గాను 5992 మంది సభ్యులు ఈ పరీక్షకు హాజరయ్యారన్నారు. చదువులేని లేదా చదువు మధ్యలో ఆపేసిన పెద్దలకు ప్రాథమిక చదువు నేర్పించి నిరక్షరాస్యత అనేది ఉండకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూమి నమ్ముకొని జీవిస్తున్న రైతుల పొలాల్లో ప్లాంట్ నిర్మిస్తే ఊరుకోము

## “జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి”

**గుర్ల, మార్చ్15 (మేజర్ న్యూస్) :** పచ్చని పొలాలను నమ్ముకుని జీవిస్తున్న రైతులు వద్ద అన్యాయంగా స్టీల్ ప్లాంట్ కోసం తీసుకుంటే చూస్తూ ఊరుకోబోవని వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం బెల్లాన పేటలో రైతులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం మంచిది కాదన్నారు ఇక్కడ ఎక్కువగా అటవీ భూములు ఉన్నాయని వాటికి దగ్గరలో ఇలాంటి ఫ్యాక్టరీలు



నిర్మించడానికి చట్టం ఒప్పుకోదు అన్నారు. అంతే కాకుండా అందులో 500 ఎకరాలు అటవీ భూములను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది అన్నారు. ముఖ్యంగా బెల్లానపేట మన్యపురిపేట దమరుసింగి కెల్ల ఎస్ ఎస్ ఆర్ పేట తదితర గ్రామాల ప్రజలతో గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములు గుర్తించాలన్నారు అటవీ భూములు గుర్తించాలన్నారు. రైతులు భూములు గుర్తించాలన్నారు రైతుల ప్రకారమే భూములు సేకరించాలన్నారు అన్యాయంగా అక్రమంగా సేకరించడం మంచిది కాదన్నారు ఒకవేళ అలాంటి కార్యక్రమాలు చేస్తే రాజ్యాంగపరంగా రైతుల తరపున కోర్టులు ఆశ్రమించి రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం మంచి ఆలోచనతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఎందుకు పనికిరాని చోట ఉన్న వాటిని గుర్తించి అందులో ఇలాంటి ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలన్నారు. పచ్చని పొలాలలో మూడు పంటల పండే ప్రాంతాలలో స్టీల్ ప్లాంట్ ను రైతులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు ఈ పత్రాలను జిల్లా స్థాయి నుంచి రాజధాని వరకు మంత్రులు కలెక్టర్లు అందరికీ అంది చేస్తామన్నారు. రైతులుకి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జనసేన పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు రమేష్ రాజు ఆదాడ మోహన్రావు. ఐదు గ్రామాల గ్రామ సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండి రైతన్న మీకోసం కార్యక్రమం

## - మండల వ్యవసాయ అధికారి జి.సూర్య ప్రకాష్



**బాడంగి, మార్చి 15 (మేజర్ న్యూస్) :** మండలంలో (నేటి నుండి) ఈనెల 16వ తేదీ నుండి నిర్వహించబడుతుంది అని మండల వ్యవసాయ అధికారి జి.సూర్య ప్రకాష్ అన్నారు ఆదివారం ఓ సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 16, 17, 18 తేదీలలో మరియు 23, 24, 25 తేదీల్లో మొత్తం ఆరు రోజులు గ్రామ స్థాయిలో నిర్వహిస్తారు దీనిలో భాగంగా గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ అధికారి ,గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వెటర్నరీ అధికారి, ఎనర్జీ అధికారులు. గ్రామ ఇంజనీరింగ్ అధికారి ఒక టీం గా ఏర్పడి రోజుకు 90 మంది రైతులు యొక్క వివరాలను సేకరించి రాబోయే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు వ్యవసాయ ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది అని అన్నారు అంతేకాకుండా రైతులు వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం ద్వారా పంట సాగు చేసే విధానంపై రైతులందరకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు తక్కువ పెట్టుబడి తో అధిక పంట దిగుబడిని సాధించే విధానంపై అధికారులు తెలిపే మెలిక వలెను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తమ వివరాలను గ్రామ స్థాయి అధికారులు ద్వారా పోర్టల్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా రైతులను ఆయన కోరారు.

# నేటి నుండి టెన్త్ పరీక్షలు..

## పూర్తి ఏర్పాట్లు : ఎంఈఓ వెంకట్రావు

**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** నేటి నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎంఈఓ వెంకట్రావు తెలిపారు. మండల పరిధిలో పెదమానాపురం, దత్తిరాజేరు, మరడాం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి12:45 వరకు పరీక్ష లు జరగనున్నాయన్నారు. 8 హైస్కూల్లో, కేజీబీవీ, మోడల్ స్కూల్, ఎం జె పి రెసిడెన్షియల్ నుండి మొత్తం 478 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్షా కేంద్రానికి గంట ముందు హాజరు కావాలని, 26 మంది ఇన్విజిరేటర్లు నియమించడం జరిగిందన్నారు.

# నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

## - సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు - ఏర్పాట్లు పూర్తి



**రామభద్రపురం, మార్చి 15 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో సోమవారంనుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిలు వంగపండు గోపాల నాయుడు తెలిపారు. రామభద్రపురంలో ఈ పరీక్షల కోసం 2 కేంద్రాలు ఏర్పాటు చేశామని, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 218 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా వీరికి 9 గదులు కేటాయించామని, గ్లోబల్ వ్యూ స్కూల్లో 246 మంది, 11 గదుల్లో పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి మాస్కాఫీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కూడా నిర్ణీత సమయంలోపే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని కోరారు.

# ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మార్చి 15 (మేజర్ న్యూస్) :** సారిపల్లి జగన్నాథం సతీ మణి పావని దంపతుల ఆహ్వానం మేరకు వారి పెద్ద కుమార్తె “నిహారిక “ రజస్వల ఫంక్షన్‌కు బొబ్బిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత ఇంచార్జ్ శ్రీ శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పాల్గొన్నారు. వారి సోదరులు వేణుబాబు శంబంగి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని అక్షింతలు వేసి నిహారికను ఆశీర్వదించారు.

# జాగ్రత్తలతో వడదెబ్బకు దూరం : వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్



**గరుగుబిల్లి, మార్చి 15 (మేజర్ న్యూస్) :** వడదెబ్బ అనేది అధిక ఉష్ణోగ్రత కారణంగా శరీరంలో నీరు మరియు లవణ సమతుల్యత కోల్పోయినప్పుడు సంభవించే పరిస్థితి...ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీయ వచ్చు... ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు ఎక్కువగా ప్రభావితం అవుతారు.ప్రస్తుతం రోజు రోజుకు ఎండల తీవ్రత అధిక మవుతున్న నేపథ్యంలో ఎండల తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయ టకు రాకుండా ఉండాలని గరుగు బిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేలా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి ఇప్పటికే తెలియ జేయడం జరిగిం దని వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలిపారు.నీరు తక్కువగా తీసుకోవడం, మత్తు పానీయాలు ఎక్కువగా సేవించడం,ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల వడదెబ్బ కు గురవుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వడదెబ్బ లక్షణాలను వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ వివరించారు.వడదెబ్బ తగిలితే తీవ్రమైన దాహం ,అధికంగా చెమట లు కారడం, తలనొప్పి, నడవడానికి ఇబ్బంది పడడం,తీవ్రమైన అలసట వస్తుందన్నారు. ఈమేరకు వడదెబ్బ కు గురికాకుండా ఉండేందుకు ఎండ లో తిరగక పోవడం, తరచుగా నీరు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ తాగడం అత్యంత ముఖ్యమని వదులైన లేత రంగులు దుస్తులు ధరించాలి,తలకు టోపి లేదా రుమాలి వాడాలన్నారు.అదే విధం గా వడదెబ్బ సోకిన వ్యక్తిని చల్లని నీడ ఉన్న ప్రదేశానికి తరలించాల న్నారు.శరీర ఉష్ణోగ్రత తగ్గించడాని కి తడిగుడ్డతో పలుమార్లు తుడవ డంతో పాటు ఎక్కువ ద్రవ పదా ర్థాలు ఇవ్వాలన్నారు.వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించి మెరు గైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ సూచించారు.త్రాగు నీరు తక్కువగా తీసుకోవడం,మత్తు పానీయాలు ఎక్కువగా తాగడం ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల వడదెబ్బకు గురవుతారని పేర్కొన్నా రు.ప్రస్తుత వేసవికాలంలో దాహం వేయకపోయినా తరచుగా నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరినీళ్లు తీసు కోవడం వల్ల వడదెబ్బకు గురి కాకుం డా ఉంటారని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవ గాహన కల్పించడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరదా చదువుల ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఏడు మండలాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన మౌఖిక పరీక్షల్లో ఎంపికైన విజేతలకు సరదా చదువుల సంస్థ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. సంస్థ కన్వీనర్ ఎన్ వి రమణ మరియు కో కన్వీనర్ ఎం సంపత్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి.కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని, సరదా చదువుల ఇంగ్లీష్ వీడియోలు విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి వారి ప్రావీణ్యాన్ని పెంచుతున్నాయని సంపత్ కుమార్ కృషిని అభినందించారు. రేగిడి ఆముదాలవలస ఎంఈఓ ఎం వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ వీడియోలు ఎఫ్ ఎల్ ఎన్ కృత్యాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. వీరఘట్టం ఎంఈఓ 2 ఆర్ ఆనంద్ రావు, మరో అతిథి చిన్నాల అచ్యుతరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా దాతలు తెన్నేటి పార్వతమ్మ, లోచర్ల హరిబాబు, చంద్రశేఖర్, గేదెలు శ్రీరాములును సన్మానించారు. ఐదు మరియు ఎనిమిదో తరగతిలో మొదటి పది స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఐదో తరగతి నుండి ఎస్.లోహిత్, ఎం హిమశ్రీ, టి.హర్షవర్ధన్ మొదటి మూడు స్థానాల్లో నిలవగా, ఎనిమిదో తరగతి నుండి కె.గీతిక, ధూప ఢిల్లీశ్వరి, పి.జయశంకర్ విజేతలుగా నిలిచారు. విజేతలకు వరుసగా 2000, 1500, 1000 రూపాయల నగదుతో పాటు కన్సోలేషన్ బహుమతులు పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎన్వి రమణ మరియు మరడాన సంపత్ కుమార్, శారదామని దంపతులను సభికులు ఘనంగా సన్మానించారు. బౌరోతు శంకర్రావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో హేమిని కుమార్, పద్మజ, ధనుంజయ నాయుడు, వాసుదేవరావు, రామలక్ష్మి, జయప్రదం, రాధిక లక్ష్మి, లీలా ప్రసాద్, రాంబాబు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భీమలింగేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి



**సీతానగరం మార్చి 15 (మేజర్ న్యూస్) :** మండలం లచ్చయ్యపేట గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవము మరియు నవగ్రహ దేవతా మూర్తుల ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు వైసీపీ నాయకులతో కలిసి పాల్గొని పార్వతీ పరమేశ్వరులను దర్శించుకావడంతో పాటు నూతనంగా ప్రతిష్టించిన నవగ్రహ దేవత మూర్థులను దర్శించుకోవడం జరిగినది. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొనడం జరిగింది. . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన్ను వేదపండితులు వేద మంత్రాచ్చరణాలతో ఆశీర్వదించి దీవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ ఎంపీటీసీ సభ్యులు అక్కపోలు సింహాచలం, జిల్లా మరియు నియోజకవర్గ వైసీపీ నాయకులు తదితరులు వెంట పాల్గొన్నారు.

# రావుపల్లిలో శ్రీసత్య సాయిబాబా పల్లకీ సేవ కార్యక్రమం



**గరుగుబిల్లి, మార్చి 15 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో శ్రీసత్యసాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో ఆది వారం భగవాన్ శ్రీసత్యసాయిబాబా పల్లకీ సేవ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా గ్రామంలోని ఆయా వీధుల లో నిర్వహించిన శ్రీసత్యసాయి బాబా పల్లకీ సేవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భజన గీతాలు ఆలపించారు.పల్లకీ సేవ కార్యక్రమమును శ్రీసత్య సాయి బాబా భక్తులు పళ్లెం భార్గవ్ రామ్, పళ్లెం శివ, మద్రాపు శంకర్రావు,వై శివున్నాయుడు, కె.రామారావు, ఎం.పద్మ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదమును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్వతిపురం మన్యం జిల్లా శ్రీసత్య సాయిబాబా సేవా సమితి ఆధ్యాత్మిక కోఆర్డి నేటర్ పోల రాజశేఖర్ రావు, జిల్లా సాధన శిబిరం ఇన్చార్జి వైఆర్వి గణపతిరావు, జిల్లా గ్రామ సేవా కోఆర్డినేటర్ జి.అచ్యుతరావు, జిల్లా భజన మండలి ఇన్చార్జి గౌరీశంకర్ తో పాటు పడాల ప్రసాద్, చిన్నారావు, బి.సత్యనారాయణ, జి.సూర్యనారాయణ, వై.సూర్య నారాయణ, చింతాడ రుద్రకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

**వైద్యాధికారులు డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు వచ్చేనెల 29 వ తేదీ వరకు టీ కా కార్యక్రమం..డాక్టర్ సురేష్ కుమార్ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలి**



**గరుగుబిల్లి, మార్చి 15 (మేజర్ న్యూస్) :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద సోమవారం నుంచి వచ్చే నెల 29వ తేదీ వరకు మండల పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి, ఉల్లి భద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ లు తెలిపారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువులకు ఉచితంగా వేయడం జరుగుతుందని వెల్లడించారు. పశువులకు గాలికుంటు వ్యాధి వల్ల కలిగే నష్టాలు గురించి డాక్టర్ అలజంగి స్రవంతి, డాక్టర్ ఎస్.సురేష్ కుమార్లు వివరించారు. గాలికుంటు వ్యాధి సోకే పశువులకు తీవ్రమైన జ్వరం వస్తుందన్నారు. కొద్దిపాటి ఎండకు కూడా ఉండలేవని తెలిపారు.పాడి పశు వుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. పాలు తాగే దూడలలో మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు. గాలికుంటు వ్యాధి సోకే పశు వులకు రైతులు వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం వల్ల పాడి పశు వుల్లో వ్యాధిని నిరోధించి పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు.మగ పశువుల్లో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. దూడల్లో మరణాలను నివారించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈమేరకు ఆయా గ్రామాలలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించే సమయంలో రైతులు విధిగా పశువులకు టీకాలను వేయించాలని వైద్యాధికారులు డాక్టర్ అలజంగి స్రవంతి, డాక్టర్ ఎస్.సురేష్ కుమార్లు పేర్కొన్నారు.

**అసంక్రమిత వ్యాదుల గుర్తింపు, నిర్ధారణ, పర్యవేక్షణ లక్ష్యంగా**

# ఎన్.సి.డి సర్వే చేపట్టాలి

**- ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్**



**సీతానగరం, మార్చి15 (మేజర్ న్యూస్) :** సకాలంలో అసంక్రమిత వ్యాదుల గుర్తింపు, నిర్ధారణ, పర్యవేక్షణ లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే చేపట్టాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు సర్వే కు సంబం ధించి ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల దృష్ట్యా అసంక్రమిత వ్యాదులైన రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ లక్షణాలను సకాలంలో గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, ఇందుకు ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి4.నా సర్వే ను వైద్య సిబ్బంది పకడ్బందీగా చేపట్టి పై పేర్కొన్న వ్యాధి లక్షణాలను గుర్తించి, త్వరగా నిర్ధారణ జరిగేలా చూడాలన్నారు. నిర్ధారణ అయిన దీర్ఘకాలిక రోగులకు సంచార చికిత్సా వైద్య శిబిరాల్లో ప్రతీ నెల పరీక్షలు జరిపి వారి ఆరోగ్యం తీరుపై పర్యవేక్షణ చేస్తూ, క్రమం తప్పకుండా మందు లు వేసుకునేలా చూడాలన్నారు.

దీర్ఘకాలిక వ్యాధుల ప్రభావం తగ్గడానికి అనుసరించాల్సిన జీవనశైలి, ఆహార నియమావళి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 18 ఏళ్ళు నిండిన ఏడు లక్షల డబ్బై తొమ్మిది వేల మందికి పైగా స్క్రీనింగ్ లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే కొనసాగుతుందన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్దేశించిన 25 శాతం బి.పి,14.4 శాతం షుగరు, 5శాతం నోటి క్యాన్సర్, 5 శాతం రొమ్ము క్యాన్సర్, 10 శాతం సర్వైకల్ క్యాన్సర్ లక్షణా లను గుర్తించే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఎన్.సి.డి సర్వే పై ప్రతివారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు సమీక్షించి పి.హెచ్.సీల వారిగా ప్రగతి నివేదికలను పరిశీలించడం జరుగుతుంద న్నారు. గృహ సందర్శన ద్వారా వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విజయవంతంగా అక్షర, ఆంధ్ర పరీక్షలు



తెర్లాం మార్చి 15 (మేజర్ న్యూస్) : జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఉల్లాస్ అక్షర ఆంధ్ర పరీక్షలు ఆదివారం. విజయ వంతం గా నిర్వహించారు. మొత్తం 50 పాఠశాలలను పరీక్షా కేంద్రాల గా ఏర్పాటు చేసి 3293 మంది వయోజన మహిళలకు పరీక్షలు నిర్వహించ గా 3051 మంది మాత్రమే హాజరయ్యారు. 242 మంది గైరహాజరయ్యారు. పరిక్షల తీరు తెన్నులను ఎం.పి.డి. ఓ రేగి రాంబాబు పర్యవేక్షణ చేశారు.అలాగే మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాధ్ రావు సంబధిత ఉపాధ్యాయ లతో పరీక్షలు నిర్వహించేలా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ వెలుగు ఉపాధి అధికార అనదికారులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాల పరిశీలన



చీపురుపల్లి మార్చి 15 (మేజర్ న్యూస్) : మండలంలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాలను అధికారులు ఆదివారం పరిశీలించారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను ఎంపీడీవో ఐ.సురేష్, ఏపీఎం అప్పలనాయుడు, రిసోర్స్ పర్సన్ రౌతు రాము, విద్యాశాఖ సిబ్బంది రామకృష్ణ తదితరులు పరిశీలించారు.

## నేటి నుండి 'రైతన్న మీకోసం' కార్యక్రమం

**మండల అగ్రికల్చర్ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న వెల్లడి**

**రెండు విడతలుగా 6 రోజులు పాటు కార్యక్రమం నిర్వహణ.. ఏవో జ్యోత్స్న**



గరుగుబిల్లి, మార్చి15 (మేజర్ న్యూస్) : రాబోయే వ్యవసాయ సీజన్‌కు సంబంధించి మండలం లోని ప్రతి రైతు కుటుంబాన్ని ముందస్తుగా సిద్ధం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న తెలిపారు.రైతన్న మీకోసం కార్యక్రమంను మొత్తం 6 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంద న్నారు.మొదటి విడత సోమవారం నుండి బుధవారం వరకు అదే విధంగా రెండవ విడత ఈ నెల 23 నుండి 25 వరకు కొనసాగుతుంద న్నారు.ప్రతి గ్రామంలోని ప్రతి రైతు కుటుంబాన్ని వ్యవసాయ శాఖ అధికారులు వ్యక్తిగతంగా కలిసి, రాబోయే పంట కాలంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మిల్లెట్లు (చిరుధాన్యాలు) మరియు అధిక విలువ కలిగిన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచడం, పొలాల కట్టలపై రెడ్‌గ్రామ్ (కందులు) సాగును ప్రోత్సహించడం, వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత మరియు నానో యూరియా/నానో డి ఏ పి విని యోగాన్ని పెంచడం, సాధారణ యూరియా వాడకాన్ని తగ్గించడం తదితర అంశాలపై తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా 'గ్రామ వారీ కార్యాచరణ ప్రణాళిక' సిద్ధం చేయనున్నామని పేర్కొన్నారు.ఈప్రణాళిక ద్వారా రైతులకు అవసరమైన వనరుల సమర్థ వినియోగం, మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న వెల్లడించారు.

# ఐఆర్, పిఆర్‌సిలను పోరాడి సాధించుకుంటాం



బొబ్బిలి, మార్చి 15 (మేజర్ న్యూస్) : ఉగాది లోపు ఐఆర్, పిఆర్‌సి ప్రకటించకపోతే రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛను దారుల సంఘాలన్నీ ఏకమై పోరాటం చేసి ఐఆర్, పిఆర్‌సిని సాధించుకుంటామని ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెలర్ జెసి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏపిటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు.

ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సంగతి మర్చిపోయారు, డిఏ బకాయిలు లేవు, సరెండర్ లీవ్‌లు లేవు,పి ఎఫ్ చెల్లింపులు లేవు, ఏపిజిఎల్ఐ చెల్లింపులు లేవన్నారు. పింఛను దారులు,చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వ తీరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛను దారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇది మంచి ప్రభుత్వం, రాష్ట్ర ఉద్యోగులకు మంచి చేస్తుందన్న ఆశతో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మంచి చేయకపోగా అదిగో ఇదిగో అంటూ ఊబిని వేస్తున్నారు.

పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ కోసం కాళ్ళు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ,బెనిఫిట్స్ తీసుకోకుండానే మరణించిన సందర్భాలు ఉన్నాయన్నారు. బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. డిమాండ్ల సాధన కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకొనిఉద్యోగులకు ఇవ్వాల్సిన 35 వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. పిఆర్‌సి కమిషన్ వేసి, ఐఆర్ తక్షణమే ప్రకటించాలని, డిఏ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారావు,శర్మ,యుగంధర్, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం.. మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు



తెర్లాం, మార్చి 15 (మేజర్ న్యూస్) : నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కా నున్నాయి. ఏ.పి మోడల్ స్కూల్ లో 100 మంది జెడ్.పి హెచ్. ఎస్.పెరుమాలిలో 170 మంది అలాగే తె ర్లాం జెడ్.పి. హెచ్.స్కూల్ లో 260 విద్యార్థులు పరీక్షలు వ్రా య నున్నారు. అందుకు సబందించి ఆదివారం మండల విద్యాశాఖ అధికారి జె త్రినాథ రావు పరీక్షా కేంద్రాల ను తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా స్థానిక ఎస్సై సాగర్ బాబు పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

# కలిసికట్టుగా నడుద్దాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం (మేజర్ న్యూస్) : మతాలకు అతీతంగా మనమంతా కలిసికట్టుగా నడుద్దామని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కెఎల్ పురం కమ్యూనిటీ హాలులో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ముందుగా మతగురువులు ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు నమాజ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో మమేకం అయ్యేందుకు ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిందని చెప్పారు. సోదరతత్వం అలవాటు చేసుకొనేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని చెప్పారు. మనిషి జీవితం శాశ్వతం కాదని, వారి నడవడిక, మంచి పనులే శాశ్వతంగా నిలిచి ఉంటాయని పేర్కొన్నారు. విజయనగరం మత సామరస్యానికి, మత సహనానికి మారు పేరని చెప్పారు. పూసపాటి రాజుల పరిపాలనా దక్షత కారణంగా ఇక్కడి ప్రజలు మంచి నడవడికను, కష్టించే తత్వాన్ని అలవాటు చేసుకున్నారని అన్నారు. కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, మన సమాజంలో మతసామరస్యం ఫరిడవిల్లుతోందని అన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొన్ని అరాచక శక్తులు ప్రయత్నం చేసినా, ప్రజలంతా ఐక్యమత్యంగా, సోదరులుగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ముస్లింల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. ఈ సందర్భంగా విజయనగరం ఆవిర్భావం వెనుక దంకేషా వలి బాబా చేసిన కృషిని గుర్తుచేశారు. పూసపాటి గజపతులు జిల్లా ప్రజలకు, విద్యాభివృద్ధికి, తాగునీటి సరఫరాకు చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి షేక్ మహబూబ్ షరీఫ్, ఎస్ ఎం భాష, సిద్దిక్, హుస్సేన్ ఖాన్, అనురాధ బేగం, ఖాదర్ ఖాన్, సిరాజుద్దీన్, టిడిపి నాయకులు, ముస్లిమ్ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే విజయం ఖాయం




విజయనగరం (మేజర్ న్యూస్) : విద్యల నగరంగా ఖ్యాతి గాంచిన విజయనగరంలో ఆర్ఎస్‌రెడ్డి కోచింగ్‌సెంటర్‌కు చెందిన 62 మంది అభ్యర్థులు ఇటీవల గ్రూప్ 2లో విజేతలుగా నిలవడం జిల్లాకే గర్వకారణమని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆర్ఎస్‌రెడ్డి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యాన గ్రూప్ 2 విజేతలకు ఆదివారం స్థానిక గురజాడ కళాభారతి ఆవరణలో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులునాయుడు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు రెడ్డి శ్రీనివాసరావు, డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యాన విజేతలను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఈ విజయానికి ఆర్ఎస్ రెడ్డి సంస్థ ఇచ్చిన చేసిన శిక్షణ, ఇచ్చిన మార్గదర్శకత్వం అభ్యర్థులు విజేతలుగా నిలవడానికి ముఖ్య కారణమనిపేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ కష్టపడి సాధించిన ఈ ఫలితాలు సంస్థ ప్రతిష్టను మరింత పెంచాయని తెలిపారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరింత మంది యువతకు ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం, నాణ్యమైన బోధన అందిస్తే రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించవచ్చని అన్నారు. విజయనగరాన్ని విద్యల కేంద్రంగా నిలబెట్టడంలో ఇలాంటి సంస్థల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరింత మంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈ రెండేళ్లలో ఉద్యోగులకు పెన్షనర్లకు చేసిందేమీ లేదు..

## ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న పెన్షనర్లు....



**హుకుంపేట, మార్చి 15, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఉద్యోగులకు, పెన్షనర్లకు చేసింది ఏమీ లేదు. ప్రభుత్వం తీరు చూస్తుంటే పీఆర్సీ దూరం అవుతుందనే ఆందోళన ఉద్యోగుల్లో కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో ఐఆర్ ను ప్రకటిస్తూ వచ్చాయి. కానీ రెండేళు అవుతున్నా ఐఆర్ ప్రకటించకపోవడం చరిత్రలో ఇదే తొలిసారి. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల ఊసే లేదు.సరండర్ లీవ్స్ పెండింగ్, డిఏలు పెండింగ్ వారికి చట్టభద్ధంగా రావలసినవి వారు అడుగుతున్నారు. పెన్షనర్లు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వం నుంచి అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా వారికి అందలేదు. గత ప్రభుత్వం ఇలా చేయడంతో ఉద్యోగులు ఎలా బుద్ధి చెప్పారో ప్రస్తుత ప్రభుత్యానికి తెలుసు ఇప్పుడు రావలసినవి ఇవ్వకపోతే పరిస్థితి మరల తారుమారు అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాలవలసిన బకాయిలు 60వేల కోట్లు పైగా రావాల్సి ఉన్నా వాటిని చెల్లించలేదు.పెన్షనర్లకు రూ. 10వేల కోట్లు బకాయి :ఇక పెన్షనర్లు, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 10వేల కోట్లు ఉన్నాయని పలు సంఘాల నాయకులు చెప్పారు.బెనిఫిట్స్ ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా అందకపోవడంతో వారు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఓ రిటైర్డ్ ఉపాధ్యాయుడు సూర్య విలేకరితో మాట్లాడుతూ ప్రొపోజల్స్ పంపడానికి మండల విద్యాశాఖకు, జిల్లా ఖజానా అధికారులకు, ఉప ఖజానా అధికారులకు మండల విద్యా శాఖ కార్యాలయాల్లో మిగతా కార్యాలయ కింద పనిచేసే ఉద్యోగులు లంచాలు గుంజుతున్న సంఘటనలు కోకొల్లలు దీనికి ఉదాహరణ పాడేరు మండల విద్యాశాఖలో ఓ రిటైర్డ్ ఉద్యోగి నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న విషయం తెలిసేందే ఇలాంటి సంఘటనలు కోకొల్లలు దీనితో రిటైర్డ్ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో కూడా ప్రొవిటెండ్ ఫండ్ ఫైనల్ విత్డ్రాల్ ఆడిట్కు కూడా లంచాలు ఇవ్వకపోతే ఆ ఫైల్ కదలదు.. అవినీతికి అంతు లేకుండా పోతుందని పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు బహిరంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రభుత్వం ఒక సారి ఆలోచించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

## జన్మన్ గృహాల బిల్లులు చెల్లించాలి..

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింహాచలం...**



**డుంబ్రిగుడ, మార్చి 15, మేజర్‌న్యూస్:** జన్మన్ గృహాల బిల్లులు తక్షణమే చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం డిమాండ్ చేశారు. మండలంలోని అరమ పంచాయితీ జుర్రి పాడు గ్రామంలో ఆదివారం అయిన సందర్శించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన పిఎం జన్మన్ గృహాల బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని చెప్పారు. 2.0 తో సర్వే చేసిన గృహాలకు కూడా వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లించే బిల్లులు గృహ నిర్మాణాలకు ఎటు సరిపోవటం లేదని దీంతో గృహాలు అసంపూర్తిగానే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గృహాలబ్దిదారులు గృహాలు నిర్మించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెంచిన బిల్లులు చెల్లించాలని, బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## గూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్.. దినేష్ కుమార్



**హుకుంపేట, మార్చి 15, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలోని గూడ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆదివారం కలెక్టర్ దినేష్ కుమార్ సందర్శించారు. సోమవారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో బాలికలతో ఆయన ముఖాముఖీ మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. విద్యార్థులు భయం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి చక్కటి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. జిల్లాలో పరీక్షలు రాసే వారందరు మంచి మార్కులు సంపాదించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.

## ఉత్తమ సర్పంచ్‌గా జాతీయ అవార్డు



డుంబ్రిగుడ, మార్చి 15, మేజర్ న్యూస్: మండలంలోని అరకు మేజర్ పంచాయితీ సర్పంచ్ గుగ్గుడు శారదకు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డ్ వచ్చింది. ఈ అవార్డును ఈ నెల 11 న డిల్లీ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో శక్తి పంచాయత్ రాష్ట్రీయ నేత్రి అభియాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగినట్లు సర్పంచ్ శారద ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ నుంచి 13 మందిని ఎంపీక చేశారని ,అల్లూరి జిల్లా నుంచి ఆదివాసి మహిళా సర్పచ్ గా. ఎంపీక చేయడం సంతోషంగా ఉందన్నారు.నేను చేసిన అభివృద్ధి పనులను గుర్తించి ఈ అవార్డ్ ను కేంద్ర ప్రభుత్వం అందించిందన్నారు. ఈ అవార్డ్ తో మహిళలు సమాజంలో ఏ రంగంలో కూడా తక్కువ కాదని తెలిసిందని ఆమె చెప్పారు.

## రంగిలసింగిలో వైద్య శిబిరం




**డుంబ్రిగుడ, మార్చి 15, మేజర్‌న్యూస్:** మండలంలోని రంజిలిసింగి పంచాయతీ కేంద్రంలో ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ,, సెంటెన్స్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారినీ సుకన్య, వైద్య సిబ్బంది ప్రియా , భూమి ట్రైబల్ ఎఫ్ పి సి క్లస్టర్ కోఆర్డినేటర్ పి మాధురి మీనాక్షి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో భారీ వర్షం



**అరకులోయ, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రా ఊటీ అందాల అరకులోయ పరిసరాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది.మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సుమారు 6 గంటల పాటు ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన వర్షంతో లోతట్టు,పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.వేసవి కాలం ప్రారంభంతో ఎండలు మండుతున్న కారణంగా అల్లాడిపోతున్న ప్రజానీకానికి వర్షం ఊరట నిచ్చింది.ఈ భారీ వర్షం మామిడి పూతలకు మేలు చేకూరుస్తుందని గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ వర్షాలు కొనసాగితే వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతామని చెబుతున్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు రాయండి

**- ఉత్తమ ఫలితాలు సాధించండి - అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం**

**అరకులోయ, మార్చి 15, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినీ,విద్యార్థులకు అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షలలో అరకు నియోజకవర్గ పరిధిలో హాజరవుతున్న విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసి ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు ఉపాధ్యాయులు సూచించిన పరీక్షా విధానాన్ని పాటిస్తూ,ఒత్తిడి లేకుండా విద్యార్థి దశలో ఎంతో కీలకమైన పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.అన్ని రకాల సదుపాయాలు కల్పించిన పరీక్షా కేంద్రాలకు విద్యార్థినీ, విద్యార్థులు నిర్ణీత సమయంలో వెళ్లి పరీక్షలు రాయాలన్నారు.

## పెదబయలు 556 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు!



**పెదబయలు, మార్చి 16, మేజర్‌న్యూస్:** మండలంలో గల 14 ఆశ్రమ ఉన్నత పాఠశాలల నుండి 556 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులు కే కృష్ణమూర్తి, పుష్ప జోసెఫ్ తెలిపారు మండల కేంద్రంలో మూడు పబ్లిక్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పరీక్ష కేంద్రం వన్ గురుకులం పాఠశాల పరిషకేంద్రం టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం త్రి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల పెదబయలు ఈ మూడు పరీక్ష కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని వారు వివరించారు పబ్లిక్ పరీక్షలు రాస్తున్న5 56 మంది విద్యార్థులలో ఇంగ్లీష్ మీడియంలో188 మంది తెలుగు మీడియంలో 368 మంది పరీక్షలు రాస్తున్నారని తెలిపారు గురుకులం పాఠశాల పరీక్ష కేంద్రంలో 154 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 200 మంది, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో పరీక్ష కేంద్రంలో 172 మంది మొత్తం 556 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు ప్రతి పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఈ పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ క్యాడ్ ఫ్లైన్ క్యాడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు

# ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఏపిఎస్ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం

- **జిల్లాలో 133 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు**
- **28,983 మంది విద్యార్థులు హాజరు**



**విశాఖ సిటీ, మార్చి 14, మేజర్‌న్యూస్:** జిల్లాలో పదవ తరగతి (రాజ) వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లాలోని 456 పాఠశాలల నుంచి మొత్తం 28,983 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 15,292 మంది బాలురు, 13,691 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల కోసం జిల్లాలో 133 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌ను నియమించడంతో పాటు మొత్తం 1,634 మంది ఇన్విజిలేటర్లను విధుల్లో పెట్టారు. సమస్యాత్మకంగా గుర్తించిన 8 కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం 10 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను లోపలికి అనుమతించరని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తు, ఆరోగ్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం జిల్లాలో 260 మంది స్క్రైబ్స్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**సాగర్ నగర్, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఎండాడ రేపటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ఎండాడ ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు బెల్లాన శ్రీనివాస్ విద్యార్థులకు అండగా నిలిచారు. ఆదివారం కాలనీలోని సుమారు 30 మంది ఎస్సీ, బీసీ విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, ఫలాలు (పండ్లు) మరియు ఇతర పరికరాలను అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని కోరారు. కష్టపడి చదివి, అత్యుత్తమ మార్కులు సాధించి కాలనీకి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ మండల ప్రచార కార్యక్రమం విజయవంతం చేయండి



**ఆనందపురం, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం దుక్కవానిపాలెంలో పండిట్ దీన్ దయాళ్ మండల ప్రచార కార్యక్రమం ఏప్రిల్ 4, 5 తేదీలలో జరగబోతోంది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పిల్లా విజయ అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది, ఇందులో కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జిలుగా కె.వి.వైన్ కృష్ణారావు (గోపి), అద్దూరి సురేష్, డి.పి. రాజు, నిమ్మకాయల అప్పలరాజు నియమించబడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలను బలోపేతం చేయడం మరియు నరేంద్ర మోదీ పథకాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పంచ సూత్రాలతో రైతన్నా మీకోసం

## ఏవో సంధ్యారత్నప్రభ



**ఆనందపురం, మార్చి 15, మేజర్ న్యూస్:** ఆనందపురం మండలంలో పలు గ్రామాల్లో రైతన్న మీకోసం సర్వేను ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సంధ్యా రత్న ప్రభ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు ఇంటికి గ్రామ స్థాయి సిబ్బంది వెళ్లి సర్వే నిర్వహిస్తారని ఇందులో భాగంగా రైతుకు వ్యవసాయంలో ఉన్న ఐదు సూత్రాల వ్యవసాయ పద్ధతిలో భాగంగా నీటి సమస్య విత్తనాల లభ్యత కీటకాల సమస్య మార్కెట్ ధరలు ఇబ్బందులు సహాయం లేదా శిక్షణ అవసరాల విధంగా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రీ మాన్సూన్ డ్రైవ్ సోయింగ్ పద్ధతిని సిబ్బంది యాప్లో పొందుపరుస్తారు. ఈ సర్వే ఈనెల 16, 18 23, 25, తేదీల్లో ప్రతి ఊరిలో ప్రతి రైతుకి చేయడం జరుగుతుందని సర్వే కి సంబంధించి పలువురు జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు హాజరవుతారని ఈ సందర్భంగా తెలిపారు.

# నేడు 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ'



**విశాఖపట్నం, మార్చ్ 15, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఏపీఈపీడీసీఎల్ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం నేడు జరుగనుందని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్ తెలిపారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకురావచ్చన్నారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు 8688400499 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి విద్యుత్ సంబంధిత ఫిర్యాదులను తెలియజేయవచ్చన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీ ఆలస్యం, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్ వంటి సమస్యలపై నేరుగా సీఎండీకి ఫిర్యాదు చేసే అవకాశముందని తెలిపారు. ఫిర్యాదు చేసే సమయంలో వినియోగదారులు తమ విద్యుత్ సర్వీస్ నంబర్సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేశారు.

# సుమారు రూ.4.45 కోట్ల అభివృద్ధి పనులకు నగర మేయర్ శ్రీకారం



**విశాఖపట్నం, మార్చ్ 15, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలోని పెందుర్తి జోన్, వార్డు నెం.96లో సుమారు రూ.4.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శంకుస్థాపనలు చేసి ,పలు పనులకు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య నగర్, ప్రశాంతి నగర్, బాలాజీ నగర్, గాంధీ నగర్, దొగ్గవానిపాలెం, ద్రోణం రాజ్ నగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మాణ పనులతో పాటు పెందుర్తి గోకాడ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, శారదా నగర్, దొగ్గవానిపాలెంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, సాయి నిరంజన్ కాలనీలో బాక్స్ కల్వర్ట్ నిర్మాణ పనులకు , సాయి దివ్యనగర్‌లో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులు ప్రారంభోత్సవం చేయగా నారాయణ స్కూల్ వద్ద సీసీ రోడ్లు, పార్వతి నగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహకారంతో విశాఖ నగరంలో మౌలిక వసతుల కల్పనకు,అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని, ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు, ఇతర సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేగి దివాకర్, పెందుర్తి బిజెపి ఇంచార్జ్ గొర్లి రాము నాయుడు ,వార్డ్ టిడిపి అధ్యక్షుడు పెంటకోట రాజేంద్ర ప్రసాద్, అతకంశెట్టి నూకరాజు, క్లస్టర్ ఇంచార్జి ఆళ్ల రమేష్, కిల్లి రమేష్, పీలా జితేంద్ర,శరగడం బుజ్జి, అకౌంట్ రాజు, గొంప త్రినాథ్, వేగి గోవింద్,చిన్ని, జగ్గారావు, నాళం అప్పలనాయుడు, వానపల్లి నరసింగరావు ,వానపల్లి సత్యనారాయణ, ఈశ్వరరావు, రాడి రమేష్, వెంకటేష్, పెంటయ్య,ఆంజనేయులు, పెంటకోట శ్రీను, కర్రి గణేష్, సువ్వాడ గణేశ్, అచ్చెన్నాయుడు , దిలీప్,ఆదిత్యనగర్ కమిటీ,పార్వతి నగర్ ప్రెసిడెంట్ నాయుడు, కమిటీ, ఎల్ఐసి కాలని కమిటీ ,కూటమి నాయకులు,జీవీఎంసీ అధికారులు, మరియు అధిక సంఖ్యలో మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.



# నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్



**విశాఖపట్నం, మార్చి 15, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హార్టికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చని తెలియచేశారు.

# ప్రజలకు సంక్షేమం, మౌలిక వసతులు కల్పనే ధ్యేయం

## అనకాపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు



**విశాఖపట్నం, మార్చ్ 15, మేజర్‌న్యూస్:** విశాఖ నగరపాలక సంస్థ అనకాపల్లి జోన్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన అనకాపల్లి జోన్ 81 వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణ, కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు లతో కలిసి పలు ప్రాంతాలలో ప్రారంభోత్సవాలతో పాటు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనకాపల్లి ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ప్రజలకు అందించే సంక్షేమము, మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 81 వ వార్డు లో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం తదితర ప్రాంతాలలో సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. తదుపరి కొత్తపేట రామాలయం నుండి నేషనల్ హైవే వరకు సుమారు రూ. 93.30 లక్షలతో సిసి రోడ్లు కాలువలు కల్వర్టుల పనులకు, మరిడి తల్లి గుడి నుండి నేషనల్ హైవే వరకు సుమారు రూ. 123.55లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కల్వర్టులు, రిటర్నింగ్ వాల్ పనులకు, పూల్ బాగ్ రోడ్డు నుండి ఆశీలు మెట్ట జంక్షన్ వరకు సుమారు రూ . 99.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం అనకాపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనకాపల్లి జోన్ ను ఎంతో అభివృద్ధి చేశామని, ప్రతి వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పన, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతుందని, 81 వ వార్డులో కోట్లాది రూపాయలతో రోడ్లు, కాలువలు, కల్వర్టులు మొదలైన పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వీఎంఆర్డీఏలో పీజీఆర్ఎస్



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం వీఎంఆర్డీఏ లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఎంవి ప్రణవ్ గోపాల్ పాల్గొనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు వీఎంఆర్డీఏలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు జరిగే "ప్రజా దర్బార్" వీఎంఆర్డీఏ కి సంబంధించిన అన్ని రకాల సమస్యలపై మాత్రమే వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయటం జరుగుతుంది అని చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ా

మంత్రి సంధ్యారాణి జన్మదిన వేడుకల్లో జిసిసి చైర్మన్

అరకులోయ,మార్చి15, మేటర్ న్యూస్: రాష్ట్ర గిరిజన సంక్షేమ,



మహిళా శిశు అభివృద్ధిశాఖ మంత్రివర్యులు గుమ్మడి. సంధ్యారాణి జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి,రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ హాజరయ్యారు.సాలూరులోని మంత్రివర్యుల నివాసంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో కిడారి.శ్రావణ్ కుమార్ మంత్రి గుమ్మడి. సంధ్యారాణికి జ్ఞాపిక, పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గిరిజనులు,మహిళలు, శిశువుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలను ఆయన కొనియాడుతూ అభినందించారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని మంత్రిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం, మాజీ పార్లమెంట్ కోశాధికారి వంతల.నాగేశ్వరరావు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బుజ్జినబాబు,మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గాలి.నరసింహ మూర్తి,బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు,దారేలా సర్పంచ్ పాండు రంగస్వామి, చినలబుడు మాజీ సర్పంచ్ వంతల.పూర్ణ,టీడీపీ నాయకులు రమేష్,అప్పల రాజు,చిరంజీవి,రవీంద్ర ప్రసాద్,గంగులు సుందరరావు,సుశీల, పార్వతీపురం జీసీసీ డీఎం రామారావు, పార్వతీపురం, సాలూరు జీసీసీ మేనేజర్లు, జీసీసీ సిబ్బంది శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 40గడపలున్న గ్రామానికి రూ. 2.కోట్లతో రహదారి..

## కన్నీరు మీ గడప తొక్కనివ్వమన్న పవన్ కళ్యాణ్



**హుకుంపేట, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవణ్ కళ్యాణ్ శనివారం అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పర్యటించారు. అక్కడి గిరిజనులతో కలిసి మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. 40గడపలు ఉన్న నందిగరువు గ్రామానికి కూడా దాదాపు రూ.2కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేయింఛామని గుర్తు చేశారు. గిరిశిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న ఇబ్బందులను చూడలేక, ఏజెన్సీలో డోలీ మోతలు కనిపించకూడదని కేంద్రం సహకారంతో గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే వైసీపి నేతలపై పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. మీరు ఓట్లు వేసి గెలిపించిన ఎంఎల్ఏ ఏ నాడూ మీ గ్రామానికి రాలేదన్న పవన్ కళ్యాణ్. మీ కష్టం వినలేదని విమర్శించారు. మళ్లీ వైసిపి హయాంలో నిధులు మళ్లించటం తప్పితే.. ఏ నాడూ అభివృద్ధి ఊసే ఎత్తలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన 18నెలల్లోనే గిరిజన గ్రామాల్లో 460కిలోమీటర్ల మేర రోడ్లు వేసినట్లు పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. రోడ్లతో పాటుగా నీటి సౌకర్యాలు, పాఠశాల భవనాలు నిర్మించాల్సి ఉందన్న పవన్ కళ్యాణ్.. రాబోయే కాలంలో వాటన్నిటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్నీ లక్షలాది 6మంది మధ్య జరుపుకోవచ్చని... కానీ అడివిలో 40 ఇళ్ళు మాత్రమే ఉన్న మారుమూల గిరిజన గ్రామంలో జరుపుకోవాలనే ఉద్దేశంతోనే తాను నందిగరువు ప్రాంతానికి వచ్చినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. జనసేన ఆవిర్భావ వేడుకలు అక్కడ జరుపుకోవడంచాలా ఆనందంగా ఉందన్నారు.70 ఏళ్లుగా రోడ్డు చూడని ఆ గ్రామానికి రోడ్డు వేయించామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ ప్రాంతంలో కూటమి అభ్యర్థులు గెలవకపోయినా, తాము ఎక్కడా వివక్ష చూపించలేదన్న డిప్యూటీ సీఎం. తమ ప్రభుత్వం ఓట్లు వేశారని వేశారా లేదా అని చూడదని. ప్రజలు బాగుండాలని మాత్రమే పని చేస్తుందని అన్నారు.మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ఇలాంటి ప్రాంతాలకు రావాలంటే నేతలు భయపడతారని . కానీ ప్రజల కోసం పని చేసే తనకు ఎలాంటి భయాలు లేవన్నారు పవన్ కళ్యాణ్. ప్రజల కోసం ఎలాంటి ప్రాంతానికైన వస్తానని. గిరిజన హక్కులకు భంగము కలగకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. కూటమి సర్కారు పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వమన్న పవన్ కళ్యాణ్. ప్రజల కష్టాలు వినడానికి , సమస్యలు తీర్చడానికి, కన్నీరు మీ గడప తొక్కకుండా చూడటానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా వంట్లమామిడి గ్రామానికి చెందిన ఓ మహిళ భూమి విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పిర్యాదు చేసింది. తనకు పాడేరు రెవిన్యూ అధికారులు అన్యాయం చేశారని చెప్పగా స్పందించిన పవన్ కళ్యాణ్ కలెక్టర్ అడిగిని తెలుసుకున్నారు. అది పట్టా భూమి కాదని గ్రామకంఠంలో ఉందన్నారు. నాకు పాడేరు అధికారుల మీద నమ్మకంలేదని చెప్పగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అధికారిని పంపించి తనిఖీకి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, రాష్ట్ర జానపద సంస్కృతి కళల చైర్మన్ వి. గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## సిఐ సిహెచ్ వాసు నాయుడు



**ఆనందపురం, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ సిహెచ్ వాసు నాయుడు ఆదివారం ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లందరూ సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి నేర చరిత్రకు గురు కాకుండా ఇప్పటికైనా తమ ప్రవర్తనను మార్చుకోవాలని తెలియజేశారు.

# ఉరివేసుకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



**పెందుర్తి, మార్చి 15, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. పెందుర్తి సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, పెందుర్తి మండలంలోని చింతలగ్రహారం వద్ద ఉన్న ఫుడ్ కార్పొరేషన్ గోదాముల సమీపంలోని ఖాళీ ప్రదేశంలో సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన స్థితిలో కనిపించాడని, స్థానికుల సమాచారం ఇచ్చారు. దీనితో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు లేత క్రీమ్ లేదా ఆఫ్-వైట్ రంగులో నిలువు, అడ్డ గీతలతో చెక్స్ డిజైన్ ఉన్న ఫుల్ హ్యాండ్స్ చొక్కా ధరించి ఉన్నాడు. చొక్కా చేతులు మోచేతుల వరకు మడిచివుండగా, ఒక జేబు ఉంది. అలాగే ముదురు బూడిద లేదా సిమెంట్ రంగు ఫార్మల్ ప్యాంట్, గోధుమ రంగు తోలు చెప్పులు (సాండల్స్) ధరించి ఉన్నట్టు పోలీసులు తెలిపారు.ఈ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 94407 96039, లేదా పెందుర్తి పోలీస్ స్టేషన్ 96767 97314 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# మహిళా లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

పోక్సో చట్టంపై విద్యార్థులకు దిశ నిర్దేశం సైబర్ నేరాల నుంచి రక్షణకు పలు సూచనలు సోషల్ మీడియా మోసాలపై అప్రమత్తంగా ఉండాలి విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు మహిళల భద్రతకు పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు





**విశాఖ క్రైం, మేజర్‌న్యూస్:** మహిళల భద్రత మరియు సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి.సి.ఎస్.సి) ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ మరియు వి.సి.ఎస్.సి చైర్మన్ శంఖబత్రబాగ్చి మార్గ దర్శకత్వంలో రామ్ నగర్‌లో సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో ఈ అవగాహన సెషన్ నిర్వహించారు. మహిళా మాస కార్యక్రమాల భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో పోక్సో చట్టం (పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) మరియు మహిళలను లక్ష్యంగా చేసుకుని జరిగే వివిధ రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా సోషల్ మీడియా మోసాలు, ఫేక్ ప్రొఫైల్‌లు, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి సీమా సిక్రీ నాయకత్వం వహించి, పోక్సో చట్టం ప్రాముఖ్యత, మహిళలు తమ హక్కులను ఎలా రక్షించుకోవాలి, సైబర్ నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు ఎలా ఫిర్యాదు చేయాలి వంటి అంశాలపై వివరంగా చర్చించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను కూడా ఆమె వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గ్లోరీ విక్టోరియాకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహిళలు సాంకేతిక ప్రపంచంలో ముందుకు సాగుతున్న ఈ కాలంలో భద్రతపై అవగాహన చాలా అవసరమని అధికారులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను నగరంలోని విద్యాసంస్థల్లో కొనసాగిస్తామని తెలిపారు.

# కొత్తగా నిర్మిస్తున్న రోడ్డుతో తీరనున్న మద్ది ప్రజల కష్టాలు

- మద్ది ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుండి ఉపశమనం - రూ.50 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం - రోడ్డు నిర్మాణానికి చొరవ చూపిన టిడిపి మాజీ మండల అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్





పద్మనాభం, మార్చి 15, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలం మద్ది గ్రామంలో చాలీ చాలని రోడ్డుతో ఇబ్బంది పడుతున్న మద్ది గ్రామస్తులకు ఉపశమనం లభించింది. పద్మనాభం ప్రాంత రైతులు అలమండ సంతకు వెళ్లాలన్న, మద్ది పంచాయితీకి ఆనుకొని ఉన్న తునిపొలం, విజయరాంపురం, బాందేపురం, విలాస ఖాన్ పాలెం, అన్నంరాజుపేట గ్రామాలకు వెళ్ళేటటువంటి ప్రజలకు వీలుగా ఉండేందుకు నీళ్లకుండీలు- పద్మనాభం మెయిన్ రోడ్డు నుండి స్థానిక ప్రజలు వెళ్లేందుకు వీలుగా మద్ది గ్రామం బయట నుండి మరొక రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ బిటి రోడ్డు సుమారుగా రూ.50 లక్షల వ్యయంతో నిర్మించడానికి చొరవ చూపించిన పద్మనాభం మండల మాజీ టిడిపి అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్ ను స్థానిక ప్రజానీకం అభినందిస్తున్నారు. నిత్యం ట్రాఫిక్ తో సతమతమవుతున్న ఈ గ్రామాల ప్రజలందరూ కాళ్ల నగేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. చాలా కాలం నుండి నిర్మాణానికి నోచుకోని ఈ రోడ్డును పూర్తి చేయడం సంతోషకరమైన విషయమని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం ఇంత త్వరగా పూర్తి అవుతుందని ఎవరు ఊహించలేదని, తక్కువ సమయంలో ఇంత మంచి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వానికి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు పద్మనాభం ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ బిటి రోడ్డు ను తొందరలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్లు టిడిపి మాజీ మండల అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్ తెలిపారు.

## కుటుంబ సమేతంగా శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామీ వారి సన్నిధి లో మాజీ మంత్రి

**భీమిలి, మార్చి 15, మేజర్‌న్యూస్:** సింహాచలం లో కొలువైన శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామీ వారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు.దర్శనానికి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావు కి సింహాచలం దేవస్థానం ఉద్యోగులు సాదర స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులు అందరూ కప్ప స్తంభం ను ఆలింగనం చేసుకుని ఆధ్యాత్మిక అనుభూతిని పొందడం జరిగింది.వేద పండితులు మంత్రోచ్చారణ మధ్యలో భక్తి శ్రద్ధలతో పూజ లో పాల్గొని స్వామి వారి మెండైన ఆశీర్వాదాలు తీసుకున్నారు.వేద పండితులు అవంతి కి ప్రసాదం అందించారు.ఈ దైవ దర్శనం లో ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి,6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రమాదంలో భారత రాజ్యాంగం

- రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత - మే నెలలో దజక్షిణ భారత మహా రథయాత్ర ప్రారంభం - రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ జాతీయ




అధ్యక్షుడు ఎం. నరసింగరావు

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులపై ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ,ఎస్టీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఎం. నరసింగ రావు తెలిపారు. నగరంలోని రామా టాకీస్ రోడ్ లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ లో ఆదివారం ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కొరకు" సేవ్ కానిస్టిట్యూషన్ - సేవ్ ఇండియా"పేరిట దక్షిణ భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా మహా రథయాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే మే నెలలో హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమయ్యి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో సాగి మహారాష్ట్రలోని నాగపూర్ లో ముగుస్తుందన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ కు దక్కిందని పేర్కొన్నారు. దేశ పౌరులకు రక్షణతో పాటు ఉద్యోగ, కార్మికులకు అనేక హక్కులు రాజ్యాంగం ద్వారా లభించాయని పేర్కొన్నారు. తరతరాలగా అణిచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మహిళలకు రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వలను ప్రసాదించిందని పేర్కొన్నారు ఇలాంటి గొప్ప రాజ్యాంగాన్ని మనువాదులు మార్చివేసే కుట్ర సాగిస్తున్నారని దీన్ని దేశ ప్రజలందరూ ఎదుర్కోవాలని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశలో పేర్కొన్న లౌకిక, సామ్యవాద పదాలను తొలగించి రాజ్యాంగ లక్ష్యాలకు తూట్లు పొడిచే ప్రక్రియ ప్రారంభమైందన్నారు.రౌండ్ టేబుల్ కు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి ,ఆర్ఎస్ఎస్ మనువాదులు అధికారంలోకి వచ్చిన ఈ 11 ఏళ్ల కాలంలో దేశ పౌరులు ముఖ్యంగా దళిత , బహుజనులు అనేక రకాలుగా అణిచివేతను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ధరలు, నిరుద్యోగం, దళిత బహుజనులపై మనువాదుల దాడులు పెరిగాయన్నారు .ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీకరించడం ద్వారా రిజర్వేషన్లు కనుమరుగయ్యే ప్రమాదం ముందుకొచ్చిందని పేర్కొన్నారు. దేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర సాగుతుందని దీనివల్ల రాజ్యాంగంలోని సార్వభౌమాధికారం కోల్పోతామన్నారు.ఎన్నో త్యాగాలు ద్వారా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను కూడా ప్రైవేటుకరించే యత్నం కొనసాగుతుందని దీన్ని సమైక్యంగాఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇరాన్-అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం వల్ల ఎంతో మారిన హోమం జరుగుతుందని దాని వల్ల ఇప్పటికే దేశంలో గ్యాస్ కొరత ఏర్పడి సమస్యలు మొదలయ్యాయని పేర్కొన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలని కనీసం కేంద్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.పి. జగదీష్, మల్లయ్య రాజు, బయ్యే మల్లయ్య, జి. ఉమామహేశ్వరరావు,గోడి శ్రీదేవి, డి. భూపతి, డాక్టర్ జె. విజయ్ కుమార్ , లక్ష్మణ్ ,చింతాడ సూర్యం ,నీలపు

# అనకాపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 16, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అనకాపల్లి 81 వ వార్డు పరిధిలో సుమారు 3.70 కోట్ల రూ"తో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారధ్యంలో గ్రేటర్ విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు ఏపీయూఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర చేతుల మీదగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా త్వరలో పునః ప్రారంభమగు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం పనులను పరీక్షించారు. అనకాపల్లి జీవీఎంసీ, రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం నుండి ఏడి స్కూల్ ఫుల్ బాగ్ రోడ్ సుమారు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు కాలువ నిర్మించుట కొరకు రోడ్డు ప్రారంభోత్సవం ఫుల్ బాగ్ రోడ్డు నుండి పూడిమడక రోడ్డు వరకు సుమారు 99 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం నకు శంకుస్థాపన, మరిడిమాంబ అమ్మవారి గుడి వద్ద జేఎల్ స్కూల్ నుండి ఎన్ హెచ్16 రోడ్డు వరకు రోడ్డు మరియు కాలవలు, కల్వర్టులు సుమారు 123 లక్షల రూపాయలతో నిర్మాణం నకు శంకుస్థాపన, కొత్తపేట రామాలయం నుండి ఎన్ హెచ్ఎన్ హెచ్ 16 రోడ్డు వరకు రోడ్డు మరియు కాలవలు, కల్వర్టులు సుమారు 93 లక్షల రూపాయలతో నిర్మాణం నకు శంకుస్థాపన కార్యక్రమాలకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో , 81వ వార్డ్ కార్పొరేటర్ 81 వార్డు కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉల్లాస్ పరీక్షలు



**పరవాడ, మార్చి 15, మేజర్‌న్యూస్:** వుల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షరాంధ్ర 2341 మంది లెర్నర్స్ కు ఫైనల్ ఎగ్జామ్స్ పరవాడ మండలంలోని 15 గ్రామపంచాయతీలలో 60 పరీక్ష కేంద్రంలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభించి పరీక్షలు నిర్వహించ బడినవి .పరీక్షా కేంద్రంలు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు : 35,అంగన్వాడి కేంద్రములు :18,సచివాలయ కార్యాలయాలు :7. లలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లుగా అంగన్వాడీ టీచర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివో ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు లను నియమించడం అయింది. పరీక్ష కేంద్రం వద్ద విద్యుత్, త్రాగునీరు సదుపాయములు కల్పించారు. పరీక్షలు అయిన వెంటనే ఇన్విజిలేటర్లు ఆన్సర్ షీట్లను దిద్ది వాటిని వెలుగు/ ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది ద్వారా సచివాలయం లో గల వెల్ఫేర్ అసిస్టెంట్ కి అందజేసి సోమవారం ఉదయం వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ లో ఆన్లైన్ లో ఎంటర్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులుగా డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున , డిప్యూటీ ఎంపీడీవో జీఎస్డబ్ల్యూఎస్ సుభాష్ , ఎంపీడీవోకార్యాలయం ఏవో ఖాన్ వెలుగు ఏపీఎం రంగా రావు , ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రంజిత్ పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ కానుకగా సఖి నివాస్

## - జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు

**మునగపాక, మార్చి 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ని పెట్టడం జరుగుతుందని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు, ఈ సందర్భంగా ఆడారి మంజు మాట్లాడుతూ మహిళా విద్యార్థులు,ఉద్యోగులకు, ఉద్యోగ భద్రత కూడిన వసతిని కల్పించడానికి విశాఖపట్నం విజయవాడ గుంటూరు తిరుపతి వంటి నగరాలలో సఖి నివాస్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం నిజంగా మహిళలందరికీ ఒక గొప్ప వరం లాంటిదని అన్నారు, ఈ వరాన్ని మహిళా దినోత్సవం కానుకగా, మహిళలు శకినివాస్ ఏర్పాటు చేయడం ద్వారా భోజనం వసతి సదుపాయాలతో కూడిన ఉమెన్స్ హాస్టల్ గా ప్రభుత్వం భద్రతో కూడిన సఖి నివాసులు ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, మహిళలు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ మహిళా దినోత్సవ కానుకగా కూటమి ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు, ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రభావ పాల్గొన్నారు



# నూకాలమ్మ ఆలయంలో ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 15, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య జాతర ఏర్పాట్లను పర్యవేక్షించుటకు, మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు, వీరికి ఆలయ కార్యవర్గం మరియు సిబ్బంది రామకృష్ణని పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, మరియు ధర్మకర్తలు, కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్ , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న పది విద్యార్థులు



**దేవరాపల్లి, మార్చి 15, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు రాయడానికి వెళ్తున్న తమ పిల్లలు తమ తల్లిదండ్రుల నుంచి ముందస్తు ఆశీర్వాదం తీసుకున్నారు. మండలంలోని తెనుగుపూడి డా. బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయంలో 'తల్లికి వందనం' కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆ విద్యా సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పది విద్యార్థుల తల్లి దండ్రుల్ని పాఠశాలకు ఇన్చార్జ్ ప్రిన్సిపాల ఎం. శ్రీనివాసరావు రప్పించారు. విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదాభివందనం చేయించి వారి ఆశీర్వాదాన్ని పొందించారు. విజయోస్తు...బిడ్డా...విజయోస్తు అంటూ పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలంటూ ఆ భగవంతుడ్ని తమ బిడ్డల తరుపున వారంతా వేడుకున్నారు.

# పది పరీక్షలు ప్రారంభం నేడు

దేవరాపల్లి, మార్చి 15 మేజర్ న్యూస్ : మండలంలోని 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని మండల విద్యాశాఖ అధికారి వి.వి.ఈశ్వరరావు తెలిపారు. ఆదివారం చీఫ్ సూపర్డెంట్ ఏ.వి. నరసింహమూర్తి, డివో రాజేంద్రప్రసాద్, తదితర బృందం ఈ పరీక్ష కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. ఈ పరీక్షలు సోమవారం ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయన్నారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో జరుగు ఈ పరీక్ష కేంద్రాలలో 490 మంది విద్యార్థులు, 26 మంది ఇన్విజిలేటర్స్ పర్యవేక్షణలో పరీక్షలు రాసేందుకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయి అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు.

## 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపే

### విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు



**ఆమదాలవలస, మార్చి 15, మేజర్‌న్యూస్:**శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, కెజిబివి విద్యార్థులకు వికె ఫ్యామిలీ నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త పూజారి హరిప్రసన్న తెలిపారు. మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపిన మొదటి 10 మంది విద్యార్థులకు రూ 80,000లను జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ 20,000, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ15000, మూడవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ 10,000లను వసుదైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ద్వారా అందజేయనున్నట్లు హరిప్రసన్నతో పాటు వికె ఫ్యామిలీ జిల్లా మెంటార్స్ గుణశేఖర్, సాయికుమార్, పాపారావు, సునీత, సత్యవతి తదితరులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరువాత స్థానాల్లో నిలిచిన ఏడుగురు విద్యార్థులకు రూ 5000 చొప్పున ఇస్తామని అన్నారు.మొత్తం రూ80,000 లను జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు అందించనున్నామని వారు తెలిపారు. వసుదైక కుటుంబం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రెల్ల శ్రీనివాసరావు శ్రీకాకుళం జిల్లాతో పాటు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కూడా ఈ విధంగానే నగదు పురస్కారాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ మూడు జిల్లాల్లో మార్చిలో జరుగనున్న పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపే 30 మంది విద్యార్థులకు(జిల్లాకు 10 మంది) సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయలు నగదు బహుమతులను ఫలితాలు విడుదల చేసిన అనంతరం ఆయా జిల్లా విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఈ మూడు జిల్లాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపి ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వసుదైక కుటుంబం ఫౌండేషన్ తల్లి లేదా తల్లిదండ్రులు లేని పేద మెరిట్ ఆడపిల్లలకు ప్రతి నెలా వెయ్యి రూపాయలు చొప్పున స్కాలర్షిప్పులు, సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నారు.

## బిజెపి పార్టీలో చేరికలు

**టెక్కలి మేజర్ న్యూస్:15** బిజెపి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై



యువత బిజెపిలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఆదివారం మండలంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో పలువురు యువత ని బిజెపి పార్టీలో ఘన స్వాగతం పలుకుతూ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి వాటిని పరిష్కరించే విధంగా ముందుకు కొనసాగించాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు మరియు ఇతర కార్యక్రమాలు కలిసి ఘనంగా చేయడం వల్ల మరికొందరు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరే అవకాశం ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నడుపూర్ లక్ష్మీనారాయణ బీజేపీ నాయకులు ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు, సంపత్ రావు రమేష్, పిట్ట రామ్మోహన్ రావు, అరి వెంకట్, ఆరంగి తిరుపతిరావు లవ కుమార్ జాయిన్ అయిన సభ్యులు డోకు మురళి, పోలాకి ఈశ్వరరావు, ముడి మంచి ముడి మణికంఠ, గోవింద్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కుళాయిలకు నీరు రాక అవస్థలు





**సంతబొమ్మాళి, మార్చి 15, మేజర్‌న్యూస్ :** మండలంలో నౌపడ గ్రామ వీధిలలో 3 రోజులుగా కుళాయిలకు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీ ప్రజలు, మహిళలు మీడియా కు సమస్య విన్నవించారు. వారు మాట్లాడుతూ 3 రోజులు నుంచి వీధి కుళాయిలకు నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కనీస అవసరాల కోసం నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని మహిళలు వాపోయారు. 2, 3 నెలలకు ఒక సారి నీటి సమస్య ఎదురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీరు సరఫరా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉమాపతిని సంప్రదించగా కూర్మనాధపురం వద్ద మెయిన్ పైప్ లైన్ విరిగి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పంచాయితీ కార్యదర్శి తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం కొత్త పైపు లు వేసేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. నౌపడా గ్రామ కాలనీ వాసులు నీటి సమస్య పరిష్కారిస్తామని అన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం..



**నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్:** నరసన్నపేట మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో 1268 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు హాజరవుతున్నారని, ఎంఈఓ ఉప్పాడ శాంతారావు ఆదివారం తెలియజేశారు. ఉర్లాం, నరసన్నపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నారాయణ పాఠశాల, జమ్ము జంక్షన్ వద్ద ఉన్న సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఏ, బి సెంటర్లను ప్రభుత్వం గుర్తించిందని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 685 మంది, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు 583 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. అన్ని కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి శాంతారావు వెల్లడించారు. పరీక్షలను విద్యార్థులు నిర్భయంగా, ఒత్తిడి లేకుండా రాయాలని ఆయన సూచించారు. ఎటువంటి అపోహలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు గురి కావద్దని ఎంఈఓ సూచించారు.

### ఉమ్మలాడలో శ్రీ నూకంబిక అమ్మవారి అన్న సమారాధన



**మునగపాక మార్చి 15 మేజర్ న్యూస్:** మండలం లో ఉమ్మలాడ గ్రామంలో. శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి దర్శనం చేసుకున్న ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు. దేవాలయం దగ్గర అమ్మవారు ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మలాడ ఇంచార్జ్ సర్పంచ్ మంద రాము. మొల్లేటి నారాయణరావు. మొల్లేటి ఆనంద్. ఆడారి నూక నాయుడు. తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది

## హనుమాన్ విగ్రహ నిర్మాణానికి విరాళాల వెల్లువ



**దేవరాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి 32 అడుగుల భారీ విగ్రహ నిర్మాణం కోసం దాతలు విరాళాలువెల్లువెత్తుతున్నాయి. విరాళాలు ఇచ్చిన వారిలో గ్రామ సర్పంచ్స బ్బవరపు పెంటమ్మ, మాలిబాబు దంపతులు 60 వేల రూపాయలు స్వామివారి ముఖద్వారం రెండు వైపులా (స్టీల్ గేట్లు నిమిత్తం ), కొల్లి సురేష్, జ్యోతి దంపతులు 70 వేల రూపాయలు,కంచిమాల రమణమ్మ కుమారుడు కంచిమాల అప్పారావు10 వేల రూపాయలు, మాజీ ఎంపీపీ కిలపర్తిభాస్కరరావుకు అంద జేశారు. భారీ అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణంలో భాగంగా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ,మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంధం అప్పలరాజు, సోమిరెడ్డి పేరునాయుడు,వెత్సా రమేష్, వార్డు మెంబర్లు దీవి శంకరావు, కొల్లి ఈశ్వరరావు, అల్లు అబద్ధం, సిమ్మ అప్పన్న, మోరా అప్పలకొండ, గవిరెడ్డి దేముడు నాయుడు, బొడ్డు వెంకట్రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కె, జ్వాలా, తోట అచ్చిబాబు, అనిమిరెడ్డి పోతురాజుతదితరులు పాల్గొన్నారు.

## ముషిడిపాలెం నూకాలమ్మ తల్లి

### ఆలయం వద్ద భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



**మాకవరపాలెం మార్చి15, మేజర్ న్యూస్:**మాకవరపాలెం మండలం ముషిడిపాలెంలో ఉన్న నూకాలమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 18న నిర్వహించనున్న కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల స్నానాలకు తగిన సౌకర్యాలు కల్పించే దిశగా స్థానిక యువకులు ముందుకొచ్చారు. బుచ్చన్నపాలెం గ్రామానికి చెందిన యువకుడు రుత్తల నూకరాజు (బబ్లు) తన స్వంత నిధులు రూ. 20వేలతో భక్తుల కోసం ప్రత్యేకంగా జల్లు స్నానాల ఏర్పాట్లు చేయించారు. జాతర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యంగా స్నానం చేసి అమ్మవారిని దర్శించుకునేలా ఈ ఏర్పాట్లు ఉండేలా చూసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్నానం చేసేందుకు అనుకూలంగా పైపులు, నీటి ట్యాంకులు ఏర్పాటు చేయించారు.

## యువ కవి నీలం కు ఉగాది పురస్కారం..



**నరసన్నపేట మార్చి 15 మేజర్ న్యూస్:** శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ సారధ్యంలో ఆదివారం అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో 165వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా శ్రీ శ్రీ కళావేదిక యువజన విభాగం అధ్యక్షులు నీలం గేదెల కు ఆయన సామాజిక, సాహిత్య రంగాల్లో అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ "ఉగాది సాహితీ పురస్కారం" అందజేసి, జ్ఞాపిక, శాలువా మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ డా. బి.వి.వి. సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు డా. నల్లా నరసింహమూర్తి, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, గౌరవ సలహాదారులు అరిగెల బలరామ మూర్తి, కో-ఆర్డినేటర్ సబ్బెళ్ల మహాలక్ష్మిరెడ్డి, జిల్లా కార్యదర్శి పాలమూరి వెంకట్ తదితర ప్రముఖులు పాల్గొని నీలం గేదెల ను అభినందించారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు!




–బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ధ్వజం

**అచ్యుతాపురం, మార్చి 15 మేజర్ న్యూస్:**అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేటలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఉపాధి హామీ పరిరక్షణ సభలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ పేదలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు పనులు మాత్రం దొరకడం లేదన్నారు. కనీసం వంద రోజులైనా పనికల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ గ్రామాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూ డదు" అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు విడుదల చేయడంలో విఫలమైందని, అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాల్లో పనులు సక్రమంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని షర్మిల విమర్శించారు. పేదల జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ప్రతి గ్రామంలో పనులు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామీణ కార్మికుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని షర్మిల స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాస్, ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తనకాల అనంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎం.వి.ఆర్. రాహుల్, జిల్లా ఉపాధ్యక్షుడు రావిరామ సత్యం, దొడ్డి రవి, నాగుమంత్రి సాయి, కంకణాల నవీన్ ఆర్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ



**మునగపాక ,మార్చి 15, మేజర్‌న్యూస్:** మండలం లో ఉమ్మలాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రాంతం అభివృద్ధి చెందాలని కర్రి సాయికృష్ణ అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో మొల్లేటి గణేష్, మందా రాము, మొల్లేటి జగదీష్,కాంట్రాక్టర్ గణేష్, మొల్లేటి గోపాల్, రమణ, ఏడిద నాగేశ్వరరావు, భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు, యువత, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి భవన నిర్మాణానికి భూమి పూజ



**అచ్యుతాపురం, మార్చి 15 మేజర్ న్యూస్:**మండలంలోని ఎం. జగన్నాధపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. పాత భవనాన్ని కూల్చివేసి ఆధునిక సదుపాయాలతో కొత్త భవనాన్ని నిర్మించేందుకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.36 లక్షల నిధులతో కొత్త భవన నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పాత భవనాన్ని తొలగించి ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెడ్ల సూర్యప్రకాశ్, పతివాడ చిన్నయ్యనాయుడు, బుదిరెడ్డి కన్నకుమార్, విసం నానాజీ, కింతాడ శ్రీనివాసరావు, భీముని కిషోర్, భీమిని జోగినాయుడు, పైల రాంబాబు, భీమిని నాయుడు, పంతులు నాయుడు పాల్గొన్నారు.

## టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**అచ్యుతాపురం, మార్చి 15 మేజర్‌న్యూస్:** ఈనెల 16 న ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అచ్యుతాపురం మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) దేవరాయలు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.మండల పరిధిలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ దేవరాయలు తెలిపారు. అచ్యుతాపురం జెడ్పీ పాఠశాల హరిపాలెం జెడ్పీ పాఠశాల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 750 మంది విద్యార్థులు హాజరుకానున్నారు అని ఆయన వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, రన్నింగ్ వాటర్ తో మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్, కంపౌండ్ గోడలు, వైద్య సదుపాయం, పోలీస్ భద్రత వంటి అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఎంఈఓ తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని సూచించారు.

## ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, పంచభూతాల సంరక్షణపై ప్రజల్లో అవగాహన



**అచ్యుతాపురం మార్చి 15 మేజర్ న్యూస్:**అవగాహన కల్పించుట కొరకు జాతీయ స్థాయిలో 2025 సంవత్సరంలో స్థాపించబడిన సంస్థ " నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్" (ఎన్‌డబ్ల్యూసీ) , ఈ సంస్థ పూర్తిగా రాజకీయాలకు అతీతమైన సంస్థ , ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ–సామాజిక సంస్థల సమన్వయంతో ముందుకు సాగే సంస్థ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ సంస్థాగత విస్తరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు అంబటి నవ కుమార్ గారు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల అధ్యక్షులను నియమించడం జరిగింది. ఈ నియామకంలో భాగంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నన్ను గొంతిన భక్త సాయిరామ్ ని నియమించారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యత ద్వారా జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంచడం మరియు పంచభూతాల సంరక్షణ (గాలి, నీరు, నేల,అగ్ని, ఆకాశం) పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ,మొక్కలు పెంచడం ద్వారా సోషల్ ఫారెస్ట్ పెంపొందించడానికి నా శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలియజేస్తూ ఈ బాధ్యతకు నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు అంబటి నవ కుమార్ గార్కి ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.మీ...గొంతిన భక్త సాయిరామ్... అధ్యక్షులు, నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్, అనకాపల్లి జిల్లా... మరియు అధ్యక్షులు కొండకర్ల

## కన్యక మిల్లెట్స్ పై అవగాహన సదస్సు



**మునగపాక ,మార్చి 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక అయ్యప్ప స్వామి దేవాలయ ఆలయ ప్రాంగణంలో ఆదివారం కన్యక మిల్లెట్స్ పై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆంధ్ర యూనివర్సిటీ ప్రముఖ న్యూట్రిషన్ నిస్సు ఎం హారిక ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు ఆరోగ్య సమస్య ఎక్కువగా ఉన్నాయని, వీటిని అధిగమించాలంటే పూర్వపు రోజుల్లో మనం ఏ ఏ ఆహార పదార్థాలు తిన్నామో, ఇప్పుడే అవి ఉపయోగపడుతున్నాయని, కొలెస్ట్రాల్, బీపీ,షుగర్, కీళ్ల నొప్పులు, మొదలైన వాటితో బాధపడే వారికి చిరుధాన్యాలు, మొలకెత్తే విత్తనాలతో, తయారు చేసే కన్యక మిల్లెట్స్ ఉపయోగపడతాయని అన్నారు, మరో అతిథి ఉత్తరాంధ్ర యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఆళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వరోగ నివారణకు ఉపయోగపడే ఈ కన్యకామిల్లెట్స్ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, తయారుచేసి, ఆర్గానిక్ పద్ధతులతో, ఎటువంటి కెమికల్స్ కలపకుండా నేచురల్ గా తయారుచేసి అందుబాటు ధరలోనే నా మిత్రుడు బుద్ధ విశ్వనాథం తయారు చేయడం అభినందనీయమని అన్నారు, ఈ మిల్లెట్స్ లో రాగులు, సజ్జలు, కొర్రలు, చాలా రకాల, పదార్థాలతో తయారుచేసి బిస్కెట్స్, అందుబాటు ధరలో తయారు చేయడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో రావి దేముడు, రాపేటి రామకృష్ణ, బుద్ధ కుమారి,కర్రి దుర్గా,శరగడం దేవి, రాపేటి భార్గవి,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైయస్సార్ పార్టీ స్టేట్ పంచాయితీ రాజ్వింగ్ సెక్రెటరీగా రావి శోభన్ బాబు



**అచ్యుతాపురం ,మార్చి 15, మేజర్‌న్యూస్:**వైయస్సార్ పార్టీ స్టేట్ పంచాయతీ రాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమించినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి ఆంధ్ర రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ గారికి ఎలమంచిలి ఇంచార్జ్ కర్ణం ధర్మశ్రీకి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గారికి ఎక్స్ ఎమ్మెల్యే కన్నబాబు రాజుకి మరియు స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు శంకరరావుకి ఎంపీపీ కోన సంధ్య బుజ్జికి జడ్పిటిసి లాలం రాంబాబు కి మరియు నర్మాల కుమార్ కి నన్ను సపోర్ట్ చేసే వైఎస్ఆర్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను

# కొండకర్ల ఎస్సీ కాలనీలో త్రాగడానికి నీరు లేక తిప్పలు పడుతున్న ప్రజలు



**అచ్చుతాపురం మార్చ్ 15 మేజర్ న్యూస్:**అచ్చుతాపురం మండలం కొండకర్ల ఎస్సీ కాలనీలో త్రాగడానికి నీరు లేక తిప్పలు పట్టించుకోని కూటమి నాయకులు అధికారులు అచ్చుతాపురం ఎస్ సి సెల్ అధ్యక్షులు అయినా తట్టా రాజు కి మేము అనగా కొండకర్ల ఎస్ సి కాలనీ ప్రజలు విన్నపం ఏం అనగా మాకు గత 25 రోజులుగా వాటర్ రావడం లేదు పంచాయతీ కార్యదర్శి చెప్పితే కనీసం కాలనీ లోకి రాలేని పరిస్థితి ఉంది కావున తమరు దయచేసి మాకు వాటర్ వచ్చే లాగా చెయ్యాల్సింది గా మనవి..మాకు న్యాయం చెయ్యాల్సింది గా కోరుచున్నాము

# కోనసీమ జిల్లా శతాధిక కవి సమ్మేళనంలో బాల సౌజన్య కుమారికు సత్కారం



**– ఉగాది సాహితీ పురస్కారాలు 2026లో భాగంగా వేదుక**

**అనకాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్:** డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట లో చైతన్య సారస్వత పరిషత్, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంబాజీపేట ఎర్రప్రగడ సూర్య ప్రకాశరావు కళ్యాణమండపం వేదికగా ఆదివారం ఉగాది సాహితీ పురస్కారాలు 2026 శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో 165వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో స్థానిక తెలుగు ఆచార్యులు, ఆధ్యాత్మిక వేత్త, ప్రవచన కర్త, జాతీయ కళతపస్వి, మహిళా కళ రత్న పురస్కర గ్రహీత ఎ.బాల సౌజన్య కుమారిను ఘనంగా సత్కరించారు. తెలుగు పండుగలు యొక్క విశిష్టత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన భావి తరాలకు తెలుస్తుంది అని సౌజన్య అన్నారు. సనాతన దర్మంలో ఉన్న విధి విధానాలు తెలుసుకోవడం వలన సమాజంలో చెడు ప్రవర్తన పిల్లలలో ఉండకుండా మంచి పౌరులుగా ఎదుగుతారని, నవ సమాజ నిర్మాతలుగా ఎదగడం తెలుగు వలన మాత్రమే సాధ్యం అన్నారు.ఉభయ రాష్ట్రాల నుండి 170 కవులు పాల్గొని వారి కవితలతో అలరించిన కవులకు, పాల్గొన్న వారికి జ్ఞాపిక, ప్రశాంసా పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కూటమి నాయకులు



**విమాడుగుల మార్చి 15, మేజర్ న్యూస్:** విమాడుగుల మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీలో చిన పిట్ట గెడ్డ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కూటమి నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ ఎం సి 1 చైర్మన్ మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బాణం భీమున్నదొర గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లా చిన్న గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బచ్చుల కన్నయ్య దొర దాసు కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామంలో సీసీ రోడ్లుడ్రైనేజీలు బీటీ రోడ్స్ కూటమి ప్రభుత్వం ద్వారా సాధ్యమవుతుందని ఆయన అన్నారు అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నూకంబిక అమ్మవారిని దర్శించిన అధిక సంఖ్యలో భక్తులు



**అనకాపల్లి, మార్చి 15, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో ఆలయ పునర్ ప్రారంభమైన మొదటి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్,ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో పి.జి.ఆర్.ఎస్, రెవిన్యూ క్లినిక్



**– అర్జీల సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100కు కాల్ చేసి తెలుసుకోవాలి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 15, మేజర్న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్), రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమాన్ని నేడు మార్చి 16 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంతో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దు



**విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలి– జిల్లాలో ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిలి–జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 15, మేజర్ న్యూస్:** ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. 16వ తేదీ సోమవారం) నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నందున ఆదివారం ఉదయం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీ వి ఎమ్ సి ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు.అక్కడ పరీక్షలు నిర్వహించే నిమిత్తం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం కశింకోటలో గల జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలను సందర్శించి పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు పై ఎవ్వరు ఆందోళన చెందకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయమని విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించి శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానములు విని జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.కసింకోటలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనం ( చిల్డ్రన్ హోమ్)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారికి మెనూ ప్రకారము ఆహారం అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారికి అందుతున్న ఇతర సదుపాయాల గురించి విద్యార్థులతో నేరుగా చర్చించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖధికారి గిడ్డి అప్పారావు నాయుడు, డి ఎల్ డి ఓ మంజుల వాణి, ఎమ్ డి ఓ, ఎమ్ ఆర్ ఓ, ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారులి.

# వాడబలిజ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**పలాస,మార్చి15, మేజర్ న్యూస్:**రాష్ట్రం లో ఉన్న వాడ కులస్తులకు ప్రత్యేక వాడబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సూరాడ మోహన రావు అన్నారు.ఆదివారం తీరప్రాంత వాడ బలిజ (మత్స్యకార ) సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ అర్జాల వి.రమణ అధ్యక్షతన స్థానిక కిన్నెర ఫంక్షన్ హాల్ లో వాడబలిజ కుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా సూరాడ మోహన రావు హాజరై మాట్లాడారు.రాష్ట్రం లో ఉన్న14 మత్స్య కార కులాలలో అధిక శాతం ఉన్న వాడ బలిజలకు మత్స్య కార ముసుగు లో తీవ్ర అన్యాయం జరుగుతుంది అని అన్నారు.రాష్ట్ర సంప్రదాయ మత్స్య కారుల కుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు రెండేళ్లు అవుతున్నా వాడబలిజ లకు ఎటువంటి నామినేటెడ్ పదవులు ఇవ్వలేదని అన్నారు.రాష్ట్ర ఆక్వా కల్చర్ డైరెక్టర్ వంకా కొండ బాబు మాట్లాడుతూ రాష్ట్రం లో ఇచ్ఛాపురం నుండి నెల్లూరు తడ వరకు వాడ బలిజలు ఉన్నారని, మత్స్య కార ముసుగులో వాడ బలిజలకు సరైన గుర్తింపు లభించడం లేదని అన్నారు.తీరప్రాంత వాడ బలిజ సంఘం అధ్యక్షులు డాక్టర్ అర్జాల వి.రమణ మాట్లాడుతూ రాష్ట్రం లో పలాస,శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం,అనకాపల్లి,కాకినాడ 6 జోన్ లుగా విభజించి కమిటీలు వేయడం జరుగుతుంది అని అన్నారు.రాష్ట్ర మత్స్యకార సంఘం నాయకులు చింతపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక శాతం ఉన్న వాడబలిజ లకు ఎం.ఎల్.సి, ఎం.ఎల్.ఏ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాడబలిజ నాయకులు సూరాడ జోగారావు,పుక్కల్ల గురయ్య నాయుడు,కంబాల దానేసు,అంబటి ఆనందరావు,కోడా వెంకటరణ,కోనాడ ప్రకాష్,కోడా ఈశ్వరరావు,కొమర దేవరాజు,కుంది దుర్గారావు,సాతుపుల్లి కామేశ్వర రావు, మైలపిల్లి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత ప్రభుత్వ లక్ష్యం



**మెలియాపుట్టి. మార్చ్ 15. మేజర్ న్యూస్:**సంపూర్ణ అక్షరాస్యత ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో పీ . నరసింహప్రసాద్ అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలో అక్షరాంధ్ర పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. మండలంలో 18బి 55 సంవత్సరాలు లో ఉన్న 3216 మంది వయోజనులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షలు ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఎంఈఓ ఎస్ .దేవేందర్ రావు ,వెలుగు ఏపీఎం త్రినాధమ్మ పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తలు, వివో ఏలు పర్యవేక్షించారు.

## ప్రీమియర్ క్రికెట్ లీగ్ మ్యాచ్ లోగో ఆవిష్కరణ



**పలాస, మార్చి 15, మేజర్ న్యూస్:**పలాస రైల్వే గ్రౌండ్ లో త్వరలోనే అండర్13 ఇయర్స్ అంతర్ రాష్ట్ర(ఆంధ్రా,ఒరిస్సా) క్రికెట్ లీగ్ మ్యాచ్ లు ప్రారంభం కానున్న సందర్భంగా ఆదివారం లోగో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏపీఎన్జీవో మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో.. ఎంపికకు లేదా ప్రదర్శనకు ఇలాంటి వేదికలు అవసరమని అన్నారు.ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలు క్రికెట్ కు మంచి ప్రోత్సాహం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కోచ్ రాపాక జగదీష్,బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు మూల మల్లికార్జున్,ఉపాధ్యాయులు గురునాథ్, తంగుడు గోపాలరావు,భాస్కర్ రావు,బి.కిషోర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జలువూరులో 6 కేంద్రాలలో పది పరీక్షలు



**జలమూరు, మార్చి 15, మేజర్ న్యూస్** : మండలంలోని 10వ తరగతి పరీక్షలు 16వ తేదీ నుండి (సోమవారం )ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి 462 మంది, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాల నుండి 246 మంది, మొత్తము708 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, జడ్పీహెచ్ఎస్ తిమడాం, జడ్.పి.హెచ్.ఎస్ చల్లవానిపేట,ఏపీ మోడల్ స్కూల్ కరవంజి, విజ్ఞాన దుర్గ హై స్కూల్ చల్లవానిపేట,అరుణోదయ హై స్కూల్ చల్లవానిపేట కేంద్రాలలో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, కల్పించినట్లు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ప్రధానంగా విద్యార్థులకు కూర్చుని పరీక్షలు రాయడానికి అందరికీ బెంచీలుతో సహా సదుపాయాలు కల్పించారు. ఈ పరీక్షలు ఉదయము 9:30 నుండి 12:45 వరకు జరుగుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ వి ఆర్ ఎస్ ప్రసాదరావు పాల్గొన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పు 0డక్కర్ ఓ ప్రకటనలో సూచించారు. మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## నేటి నుండి ఒంటి పూట బడులు



**జలుమూరు,మార్చి 15, మేజర్న్యూస్**:మండలంలోని నేటి నుండి( 16వ తేదీ ) ఒంటిపూట బడులు నిర్వహించునున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉదయము 7:45 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పాఠశాలలో కొనసాగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మాధవరావు పేర్కొన్నారు. 12:30 గంటలకు విద్యార్థులకు పోషకాహారము అందించేందుకు మధ్యాహ్న భోజన పథకం పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## 10వ తరగతి హాజరవుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం



**– ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలి**

**శ్రీకాకుళం మార్చి 15 మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6.42 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన చెప్పారు. ఈ పరీక్షలను మొత్తం 3,415 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులుకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు హాల్ టికెట్ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత బస్ బస్సు ప్రయాణం కల్పించినట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పరీక్షలను ఎటువంటి ఆటంకాలు లేకుండా సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.అదే విధంగా విద్యార్థిని విద్యార్థులకుఉచిత బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవకుండా ధైర్యంగా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. కష్టపడి చదివిన ప్రతి ఒక్కరు మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అదేవిధంగా“అందరూ విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అక్షరాంధ్ర, ఉల్లాస్ పరీక్షకు 3158 మంది హాజరు



**కోటబొమ్మాలి, మార్చి 15, మేజర్న్యూస్:**మండలంలోని 27 సచివాలయాల పరిధిలో అక్షరాంధ్ర, ఉల్లాస్ పరిక్షకు 3216 మందికి గాను 3158 మంది హజరైనట్లు ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ ఆదివారం తెలిపారు. అక్షరాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు జరిగిన ఈ పరీక్షలకు మూల్యాంకణ చేసి మార్కులను ఆన్లైన్ యాప్నుందు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు నమోదు చేశారని, పరీక్షలో ఉత్తీర్ణ సాధించిన వారికి దృవపత్రాలు అందజేయటం జరుగుతుందని ఆయన తెలిపారు .

## మృతుల కుటుంబాలకు పలాస ఎమ్మెల్యే శిరీష పరామర్శ



**పలాస, మార్చి 15, మేజర్ న్యూస్:**పలాస మండలం కొబ్బరిచెట్లూరు గ్రామానికి చెందిన బచ్చల హేమలత, కోటేశ్వరరావు,గరుడఖండి గ్రామానికి చెందిన మల్లా కృష్ణవేణీ,గంగువాడ గ్రామానికి చెందిన వట్టకుళ్ళ దేవేంద్ర ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి కుటుంబాలను కలసి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈమెతో పాటు టిడిపి నాయకులు పి విటల్,కుత్తుమ లక్ష్మణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల కష్టాన్ని గుర్తించేది ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే



**పలాస, మార్చి 15, మేజర్ న్యూస్:**ఆర్టీసీ కార్మికుల కష్టాన్ని గుర్తించేది ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమేనని, తన జీవిత కాలం ఈ యూనియన్ కు సేవ చేస్తానని ఆ యూనియన్ గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్(బాబా) అన్నారు.ఆదివారం పలాస రైల్వే ఇన్స్టిట్యూట్లో పలాస ఆర్.టి.సి ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించిన ముఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా దువ్వాడ శ్రీధర్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు తనను ఎంతగానో గౌరవిస్తారని.. వారి కష్టసుఖాలలో వెన్నుదన్నుగా ఉంటానని స్పష్టం చేశారు.ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్లను ఆర్టీసీ యాజమాన్యం పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు,ఏపీజేఏసీ జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదర్,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి,రాష్ట్ర కార్యదర్శి చింతాడ వెంకటరావు,జోనల్ సెక్రటరీ బి.కె. మూర్తి,రీజనల్ అధ్యక్షులు కె.దశరధుడు, రీజనల్ కార్యదర్శి జి.త్రినాథ్,ఏ.డి. కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో ఘనంగా రామాలయ వార్షికోత్సవం

మునగపాక మార్చి 15 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక



లోని స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న రామాలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఆలయ ఛైర్మన్ దిమ్మల అప్పారావు, దంపతులు ఉదయం రామాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు ,అనంతరంమధ్యాహ్నం భారీ అన్న సమారాధన (అన్నదానం) ఏర్పాటు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సీతారాములను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ చైర్మన్, సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు